

బాధిత మహిళలకు భరోసా కల్పించడంలో కీలక పాత్ర : సీపీ గౌష్ ఆలం 2లో



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

ఆదివారం 16 నవంబర్ 2025 | 16 పేజీలు

# పొగజూరుతున్న కార్మికులు..

- కదిలిస్తే కన్నీళ్లే!
- పది నెలలుగా వేతనాలు లేవు..
- బిల్లులేవని కోడిగుడ్లు ఇవ్వని ఏజెన్సీ
- బతుకుడెట్లా అంటూ ఆవేదన..



కోనరావుపేట ప్రభాతవార్త మధ్యాహ్న భోజన కార్మికులను కదిలిస్తే కళ్లలో కన్నీళ్లు చిమ్ముతున్నాయి. పదినెలలుగా జీతాలు లేవు. దీనికి తోడు కోడిగుడ్ల ఎజెన్సీ వారు నెల నుంచి కోడిగుడ్ల సరాఫరాను నిలిపివేశారు. తమ జీతాలే రాక బిక్కుబిక్కుమంటూ బతుకుతుంటే కోడిగుడ్ల భారం తమపైనే పడ్డదంటూ మధ్యాహ్న భోజన కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మీరు ఏం చేస్తారో తెల్వది పిల్లలకు కోడిగుడ్లు పెట్టాల్సిందేనంటూ తమపై హుకుం జారీ చేస్తున్న ఘటనలున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులకు అరటి పండ్లు, మరికొన్ని పాఠశాలలలో కోడిగుడ్లు మధ్యాహ్న భోజన కార్మికులే సొంత పైసలతో అందజేస్తున్నారు. అన్నింటికీ తమ సొంత ఖర్చులు ఇలా పెట్టుకుంటూ పోతే కుటుంబ పోషణ ఎలా జరిగేదంటూ ఆవేదన చెందున్నారు.

2లో



# ఆజాద్ లొంగుబాటు!

2లో

**మూడురోజులుగా హైదరాబాద్‌లోనే గోప్యంగా ఉంచిన పోలీసులు నేడో రేపో లొంగుబాటుపై క్లారిటీ.. అదే బాటలో మరికొందరు అగ్రనేతలు.. ఏరియా కమిటీ దళ కమిటి సభ్యులు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త

మావోయిస్టు ఉద్యమం తెలంగాణాలో చివర దశకు చేరింది అని స్పష్టం అవుతుంది.తాజా పరిస్థితులను బట్టి చూస్తే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శిగా భాధ్యతలు నిర్వహించిన యాపా నారాయణ ఆలియాస్ హరి భూషన్ కరోనా కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే.భర్త మృతితో ఉద్యమ బాట వీడిన శారదక్క లొంగిపొయి ప్రజా జీవనం గడుపుతుంది. హరిభూషన్ తర్వాత తెలంగాణా రాష్ట్ర ఇంచార్జిగా భాద్యతలు చేపట్టిన చంద్రన్న మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ఉద్యమాన్ని వీడి ఇటీవల డిజిపి ఎదుట లొంగిపొయారు. అదే బాటలో మావోయిస్టు రాష్ట్ర కమిటి సభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి గా పనిచేస్తున్న కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు టెక్నికల్ టీం ఇంచార్జీ రమేష్‌లు లొంగిపోనున్నట్లు తెలిసింది.

# నకిలీ పోలీసుల అరెస్టు

11 తులాల బంగారం చైన్లు, అరకేజీ వెండి, రెండు కార్లు, పదివేల నగదు స్వాధీనం .. ఎస్సైలు, పోలీసులను అభినందించిన డిసిపి కరుణాకర్



2లో

సుల్తానాబాద్, ప్రభాతవార్త : నలుగురు నకిలీ పోలీసులమని చెప్పి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను శనివారం రాత్రి అరెస్టు చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డీసీపీ కరుణాకర్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 10న మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని సుంకరి లక్ష్మి ఇంట్లో ఉదయం ముగ్గురు వ్యక్తులు వచ్చి పోలీసులమని చెప్పి తలుపులు తీయమనగా లక్ష్మి తన కొడుకును లేపి తలుపులు తీయగా మీ ఇంట్లో దొంగ నోట్లు ఉన్నాయని మాకు సమాచారం అందిందని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి వచ్చామని ఇంట్లో సోదాలు జరిపి పదివేల నగదు, బంగారము తీసుకెళ్లి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలు తెలుపాలని వెళ్లిపోయారు.

# ఆజాద్ లొంగుబాటు!

### మూడురోజులుగా హైదరాబాద్ లోనే
### గోప్యంగా ఉంచిన పోలీసులు
### నేడో రేపో లొంగుబాటుపై క్లారిటీ
### అదే బాటలో మరికొందరు అగ్రనేతలు
### ఏరియా కమిటీ దళ కమిటి సభ్యులు

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త**

మావోయిస్టు ఉద్యమం తెలంగాణాలో చివర దశకు చేరింది అని స్పష్టం అవుతుంది. తాజా పరిస్థితులను బట్టి చూస్తే మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి గా భాద్యతలు నిర్వహించిన యాపా నారాయణ ఆలియాస్ హరిభూషన్ కరోనా కారణంగా మృతిచెందిన విషయం తెలిసిందే.భర్త మృతితో ఉద్యమ బాట వీడిన శారదక్క లొంగిపొయి ప్రజా జీవనం గడుపుతుంది.హరిభూషన్ తర్వాత తెలంగాణా రాష్ట్ర ఇంచార్జిగా భాద్యతలు చేపట్టిన చంద్రన్న మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ ఉద్యమాన్ని వీడి ఇటీవల డిజిపి ఎదుట లొంగిపొయారు.అదే బాటలో మావోయిస్టు రాష్ట్ర కమిటి సభ్యుడు భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు జిల్లా డివిజన్ కార్యదర్శి గా పనిచేస్తున్న కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మరో రాష్ట్ర కమిటీ సభ్యుడు టెక్నికల్ టీం ఇంచార్జీ రమేష్ లు లొంగిపొనున్నట్లు తెలిసింది.అజాద్ తోపాటు మరికొంత మంది ఏరియా కమిటి సభ్యులు దళ సభ్యులు కూడా ఆయనతోపాటు లొంగిపొవడానికి సిద్దం అయినట్లు సమాచారం.ఇప్పటికే ఆజాద్ రమేష్‌లు మద్యవర్తుల ద్వారా పొలీసు ఉన్నతాధికారులను సంప్రదించి హైదరాబాద్ చేరినట్లు తెలిసింది.ప్రస్తుతం ఆజాద్ పొలీసుల సంరక్షణలో ఉన్నాట్లు సమాచారం.ఆజాద్ టీమ్ లోని మిగిలిన సభ్యులు కూడా వచ్చిన తర్వాత లోంగుబాటుపై పొలీసులు క్లారిటీ ఇచ్చే అవకాశం ఉంది.సోమవారం ఈ విషయం పై స్పష్టత వస్తుంది.ఆజాద్ చంద్రన్న బండి ప్రకాష్ బాటలోనే మరో అగ్రనేత లొంగుబాటు సిద్దం అవుతున్నట్లు సమాచారం ఇప్పటికే ఆ దిశగా ఇంటిలిజెన్సీ వర్గాలు సంప్రదింపులు జరుతున్నట్లు తెలుస్తుంది.ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టు నేతలు లొంగిపొవాలని పిలునిచ్చిన విషయం తెలిసింది.చత్తీస్‌గఢ్ లో



ఆపరేషన్ కాగార్ తో ఉద్యమం అంతిమ దశకు చేరుకుంటున్న సమయంలో ఆ ప్రభావంతో రాష్ట్రంలో మావోయిస్టు లొంగుబాట్లు సంచలనం కలిగిస్తు న్నాయి. తెలంగాణా కమిటిలో ఇప్పటికే 60 మంది సభ్యులు ఉండగా వీరిలో సగం మంది వరకు లొంగుబాటు సిద్దం అయినట్లు తెలిసింది.చీవీరందరూ రాజధానికి చేరుకున్న తర్వాత లొంగుబాటుపై పొలీసులు స్పష్టత నిచ్చే అవకాశం లేకపొలేదు.మూడు దశాబ్ధాల ఉద్యమానికి తెములుగు జిల్లా గోవిందరావు పేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన కొయ్యాడ సాంబయ్య ఆలియాస్ ఆజాద్ మూడు దశాబ్ధాల క్రితమే ఉద్యమంలోకి వెళ్లాడు.పార్టీలో అంచెలంచెలుగాఎదిగి రాష్ట్ర కమిటీ సభ్యుడుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అల్లూరి సీతారామరాజు డివిజన్( బికే ఏఎస్ ఆర్) కార్యదర్శి గా భాద్యతలు నిర్వహించాడు.హరిభూషన్ తర్వాత రాష్ట్ర కమిటీ కార్యదర్శి పదవి కోసం బడే చొక్కరావు (దామోదర్ ) ఆజాద్ మద్య పొటీ నెలకొంది. దీంతో కేంద్రకమిటి జోక్యం చేసుకొని చంద్రన్న ను ఇంచార్జిగా కొనసాగించింది. తర్వాత ఆ బాద్యతలను దామోదర్ కి అప్పగించారు.ఆ సమయంలో ఇరువురి మద్య ఆదిపత్య పొరు నడిచినట్లు తెలిసింది.ప్రస్తుతం దామోదర్ తో ఉన్న విభేదాల కారణం ఉద్యమంలో వచ్చిన లోటుపాట్ల కారణంగానే లొంగిపొతున్నట్లు తెలిసింది.గత నాలుగు ఐదు నెలలుగా ఉద్యమానికి దూరంగా ఉండి ప్రస్తుతం లొంగిపొతున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఆజాద్ పై 10 లక్షల రివార్డు ఉంది.అతని భార్య నగరం సుజాత ఉద్యమంలో ఉన్న సమయంలో అమెను పొలీసులు అరెస్టు చేసారు.బెయిల్ పై వచ్చిన అమె ప్రస్తుతం ఇంటి వద్ద ఉంటుంది.ఆజాద్ తోపాటు మరో ముగ్గురు అన్నదమ్ములు ఉండగా ఒకరు మృతిచెందినట్లు తెలిసింది.టెక్నికల్ ఇంచార్జి రమేష్‌పెద్దపల్లి జిల్లా రామగుండం కు చెందిన రమేష్ 1999 ఉద్యమంలోకి వెళ్లి రాష్ట్ర కమిటి సభ్యుడు వరకు ఎదిగాడు.ప్రస్తుతం రాష్ట్ర కమిటి టెక్నికల్ ఇంచార్జిగా పనిచేస్తున్నాడు.ఇతని పై 5లక్షల రివార్డు ఉంది.

# పొగజూరుతున్న కార్మికులు..

### కదిలిస్తే కన్నీళ్లే! పది నెలలుగా వేతనాలు లేవు..
### బిల్లులేవని కోడిగుడ్లు ఇవ్వని ఎజెన్సీ
### బతుకుడెట్లా అంటూ ఆవేదన..

**కోనరావుపేట ప్రభాతవార్త** మధ్యాహ్నా భోజన కార్మికులను కదిలిస్తే కళ్లలో కన్నీళ్లు చిమ్ముతున్నాయి. పదినెలలుగా జీతాలు లేవు. దీనికి తోడు కోడిగుడ్ల ఎజెన్సీ వారు నెల నుంచి కోడిగుడ్ల సరాఫరాను నిలిపివేశారు. తమ జీతాలే రాక బిక్కుబిక్కుమంటూ బతుకుతుంటే కోడిగుడ్ల భారం తమపైనే పడ్డదంటూ మధ్యాహ్నా భోజన కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు మీరు ఏం చేస్తారో తెల్వది పిల్లలకు కోడిగుడ్లు పెట్టాల్సిందేనంటూ తమపై హుకుం జారీ చేస్తున్న ఘటనలున్నాయి. తప్పనిసరి పరిస్థితుల్లో విద్యార్థులకు అరటి పండ్లు, మరికొన్ని పాఠశాలలలో కోడిగుడ్లు మధ్యాహ్నా భోజన కార్మికులే సొంత పైసలతో అందజేస్తున్నారు. అన్నింటికీ తమ సొంత ఖర్చులు ఇలా పెట్టుకుంటూ పోతే కుటుంబ పోషణ ఎలా జరిగేదంటూ ఆవేదన చెందున్నారు. ఇప్పటికే పది నెలల నుంచి మధ్యాహ్నా భోజ కార్మికులకు ప్రభుత్వం జీతాలే ఇవ్వడం లేదని వాపోతున్నారు. దాంతోపాటు విద్యార్థులకు పెట్టిన మూడు నెలల భోజనం డబ్బులు ఇప్పటి వరకు రాలేదు. దుకాణదారులు ఉద్దెర ఇచ్చేందుకు నిరాకరిస్తున్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు పెట్టిన మధ్యాహ్నా భోజబిల్లులు సంవత్సర కాలం నుంచి ఇప్పటివరకు కూడా రాలేదని పలువురు కార్మికులు తెలిపారు.ఇంట్లో ఉన్న భర్తలు వంట చేయకుండా కూలి పనికి పొమ్మని అంటున్నారు. కానీ మాకు రావాల్సిన పెండింగ్ బిల్లులు చాలా ఉన్నాయి. ప్రభుత్వానికి ఎన్నోసార్లు విన్నవించు కున్నాం. అధికారులు ప్రభుత్వం మాపై కనికరిస్తేనే మా కుటుంబాలు బతికి బయటపడతాయి. వెంటనే ప్రభుత్వం కనికరించి మాకు వేతనాలు బిల్లులు చెల్లించాలని కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.పెండింగ్ బిల్లులను ఇచ్చి ఆదుకోవాలి... సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎగమంటి ఎల్లారెడ్డి.మండలంలో ఉన్న అన్ని గ్రామాల మధ్యాహ్నా భోజన కార్మికులంతా అప్పులు తీసుకొచ్చి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నా భోజనం పథకాన్ని నడిపిస్తున్నారు. వారి కుటుంబ పోషణ కూడా చాలా భారంగా మారింది. ప్రభుత్వం వెంటనే కార్మికుల బిల్లులు చెల్లించాలి

# బాధిత మహిళలకు భరోసా కల్పించడంలో కీలక పాత్ర

## భరోసా కేంద్రాన్ని సందర్శించిన సీపీ

### సీపీ గౌష్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** నగరంలోని భరోసా కేంద్రాన్ని సిపి గౌస్ ఆలం శనివారం సందర్శించారు. భరోసా కేంద్రం ఏర్పాటు మొదలు ఇప్పటి వరకు బాధితులకు అందించిన సేవలు, వాటి సత్ఫలితాలపై సిపి సమీక్షించి సంతృప్తి వ్యక్తం చేశారు. గత సంవత్సరం డిసెంబర్ 22న అప్పటి డీజీపీ డా. జితేందర్ ప్రారంభించిన ఈ కేంద్రం, మహిళలు మరియు చిన్న పిల్లలపై లైంగిక వేధింపులు లేదా చిత్రహింసలకు గురైన సందర్భాలలో బాధితులకు ఒకేచోట న్యాయ సహాయం, వైద్యం, మరియు సైకోథెరపీ అందించే లక్ష్యంతో పనిచేస్తోంది. భరోసా కేంద్రం తక్షణమే స్పందించి సేవలు అందిస్తూ, బాధితులకు అండగా నిలుస్తోందని సీపీ తెలిపారు. ఇప్పటివరకు నష్టపరిహారం కోసం 39 మంది బాధితుల తరపున దరఖాస్తులు సమర్పించగా, ఇప్పటివరకు 11 మంది బాధితులకు గాను రూ. 3,50,000 అందజేయడం జరిగిందని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్సై మనీషా తో పాటు భరోసా కేంద్ర సభ్యులు పాల్గొన్నారు.



### రామకోటి రాయడానికి

# భక్తుల నుండి విశేష స్పందన

### చొప్పదండి నుండి 251 మంది ముందుకు వచ్చిన భక్తులు
### ఇంకా రాయాలనుకునే వారు సంప్రదించండి
### రామకోటి నిర్వహణ బాధ్యులు చీకట్ల లచ్చయ్య

**చొప్పదండి ప్రభాత వార్త,** చొప్పదండి మండలంలో రామకోటి రాయడంలో భక్తుల నుండి విశేష స్పందన లభిస్తుంది కోటి నామస్మరణతో రామకోటి రాసేందుకు చొప్పదండి పట్టణంతోపాటు పలు గ్రామాల నుండి భక్తులు ముందుకు వస్తూ రామకోటి రాస్తామని పుస్తకాలను తీసుకుంటున్నారు ఈ మేరకు రామకోటి నిర్వహణ బాధ్యతలు చీకట్ల లచ్చయ్య అవసరమున్న భక్తులకు పుస్తకాలను అందజేస్తున్నారు ఇప్పటివరకు 251 మందు భక్తులు పుస్తకాలను స్వీకరించినట్లు చీకటి లచ్చయ్య తెలిపారు ఇంకా ఎవరైనా భక్తులు రాయదలుచుకుంటే తనని సంప్రదించాలని కోరారు రామకోటి పుస్తకాలని నీలకంఠ భజన మండలి కరీంనగర్ఆధ్వర్యంలో 9వ ముద్రణ సందర్భంగా కరీంనగర్ పట్టణమునందు సంతోషిమాత ఆలయంలో తొమ్మిదవ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంనకు గౌరవ అధ్యక్షులు గర్రెపల్లి ఆంజనేయులు రమాదేవి వ్యవస్థాపక అధ్యక్షులు పంజాల శ్రీధర్ గౌడ్ సంధ్య ఈ కార్యక్రమంలో తొమ్మిది కోట్ల రామనామం రాయించడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో చొప్పదండి శ్రీ హనుమాన్ భజన మండలి భక్తుడు చీకట్ల లచ్చయ్య వారి పిలుపుమేరకు పాల్గొన్నారు రామకోటి రాయడం వలన సంపూర్ణ ఆరోగ్యాన్ని భగవంతుడు ప్రసాదిస్తారని తెలిపారు



# నలుగురు నకిలీ పోలీసుల అరెస్టు

### 11 తులాల బంగారం చైన్లు, అరకేజీ వెండి, రెండు కార్లు, పదివేల నగదు స్వాధీనం .. ఎస్సైలు, పోలీసులను అభినందించిన డిసిపి కరుణాకర్



**సుల్తానాబాద్, ప్రభాతవార్త** నలుగురు నకిలీ పోలీసులమని చెప్పి దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తులను శనివారం రాత్రి అరెస్టు చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో డీసీపీ కరుణాకర్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈనెల 10న మండలంలోని గర్రెపల్లి గ్రామంలోని సుంకరి లక్ష్మి ఇంట్లో ఉదయం ముగ్గురు వ్యక్తులు వచ్చి పోలీసులమని చెప్పి తలుపులు తీయమనగా లక్ష్మి తన కొడుకును లేపి తలుపులు తీయగా మీ ఇంట్లో దొంగ నోట్లు ఉన్నాయని మాకు సమాచారం అందిందని కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి వచ్చామని ఇంట్లో సోదాలు జరిపి పదివేల నగదు, బంగారము తీసుకెళ్లి కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు వచ్చి వివరాలు తెలుపాలని వెళ్లిపోయారని, వెంటనే మేము కరీంనగర్ పోలీస్ స్టేషన్కు వెళ్లి కనుక్కుంటే నకిలీ పోలీసులని తెలియడంతో సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ లో లక్ష్మి ఫిర్యాదు చేయగా డీసీపీ కరుణాకర్ ఆదేశాల మేరకు సీఐ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు శ్రావణ్ కుమార్, సనత్, వెంకటేష్ పోలీస్ సిబ్బందితో కలిసి టీం ఏర్పడి రెక్కీ నిర్వహించి గాలింపు చేపట్టగా నలుగురు నిందితులు నాగుల కుమారస్వామి రేగడి మద్దికుంట, తిప్పరి రవీందర్ ఉప్పల్ ఘట్కేసర్, పురుషోత్తమ నాగరాజు సుల్తానాబాద్ శాస్త్రి నగర్, పోపరి శ్యామ్ రావు ఆరేపల్లి కాల్వ శ్రీరాంపూర్ మండలం కు చెందిన నలుగురు నిందితులు దొంగతనాలకు ఉపయోగించిన కార్లలో వెళుతుండగా సుల్తానాబాద్ మండలంలోని కాట్నేపల్లిలో పట్టుకున్నట్లు డీసీపీ కరుణాకర్ తెలిపారు. నిందితుల నుండి అరకేజీ వెండి, 11 గ్రాముల బంగారు చైన్లు, బ్లాక్ పూసలు, గుండ్లు రింగ్ చైన్లు, బిస్కెట్ గోల్డ్, , వ్యాగోనర్ కారు, జైలో కారు, పోలీస్ షర్టు, టీవీఎస్ ఎక్సెల్ మోపెడు ఫేక్ నంబర్ ప్లేట్ లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐలకు, హెడ్ కానిస్టేబుల్ మహేందర్, పోలీసులు రమేష్, మొగిలి, వెంకటేష్, అరుణ్ కుమార్, సదానందంలు, స్వామి లను డీసీపీ కరుణాకర్ రివార్డులు అందజేసి అభినందించారు. ఏసిపి గజ్జి కృష్ణ, సిఐ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉద్యోగాల మార్గదర్శిగా నిలుస్తున్న టాస్క్ సెంటర్

### తొమ్మిది మంది విద్యార్థినులకు
### టెలి పెర్ఫార్మెన్స్ కంపెనీలో ఉద్యోగాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం స్థాపిం చిన టాస్క్ (తెలంగాణ అకా డమీ ఫర్ స్కిల్ అండ్ నోలెడ్జ్) రీజినల్ సెంటర్ పెద్దపల్లి, జిల్లా నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఉద్యోగ అవకాశాలను అందిస్తూ ప్రశంసలు అందుకుంటోంది. వివిధ కోర్సులలో శిక్షణ పొందిన యువత ప్రముఖ సంస్థల్లో నియామకాలు పొందడం వరుసగా కొనసాగుతోంది. ఇటీవల టాస్క్ శిక్షణలో భాగమై ఇంటర్వ్యూలకు హాజరైన తొమ్మిది మంది విద్యార్థులు, టెలిపర్ఫార్మెన్స్ సంస్థలో కాంటెంట్ మోడరేటర్ హోదాలో ఎంపిక కావడం విశేషం. వీరిని యూ ట్యూబ్ ప్రాజెక్ట్‌లో నియమించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు. ఎంపికైన విద్యార్థుల్లో మినిషా ఒడ్నాల (గోదావరిఖని), సింధుజా గుర్రాల (హనుమంతునిపేట, పెద్దపల్లి), పెస్క సాయి సింధు (పెద్దపల్లి), వేల్పుల సాయి రాణి (ఎక్లాస్‌పూర్, మంథని) ఉన్నారు.



#### ట్రైనింగ్ ఉద్యోగం వైపు తొలి అడుగు

టాస్క్ పెద్దపల్లి కేంద్రంలో అందించే శిక్షణా కార్యక్రమాలు యువతకు ఉద్యోగ అవకాశాలకు దారితీసే వంతెనగా నిలుస్తున్నాయి. టాస్క సెంటర్‌లో కంప్యూటర్ స్కిల్స్, కమ్యూనికేషన్ అండ్ సాఫ్ట్ స్కిల్స్, పరిశ్రమలకు అనుగుణమైన ఉద్యోగ కోర్సులు, కెరీర్ గైడెన్స్ వంటి అనేక కార్యక్రమాలు అందిస్తున్నారు. ప్రతి సంవత్సరం వందలాది మంది విద్యార్థులు ఈ కేంద్రం ద్వారా లబ్ధి పొందుతున్నారు. ఈ సందర్భంగా టాస్క్ కేంద్ర ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లా యువత తమ కృషితో మంచి సంస్థల్లో ఉద్యోగాలు పొందడం ఆనందం కలిగిస్తోంది. ఇంకా ఎక్కువ మందికి శిక్షణ అందించి, వారిని ఉద్యోగ అవకాశాలకు దారి తీసేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. పెద్దపల్లి జిల్లా యువతకు టాస్క్ రీజినల్ సెంటర్ ఆదర్శవంతమైన వేదికగా ఎదుగుతోంది. ఈ సెంటర్ సాయంతో ఉద్యోగాలు పొం దుతున్న విద్యార్థులు, ప్రాంతీ యంగా టాస్క్ ప్రభావాన్ని మరింత బలపరుస్తున్నారు. ఈ అవకాశాన్ని జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు.

## వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో న్యాయ సేవలపై అవగాహన

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



పిఎల్‌వి (పారా లీగల్ వాలంటరీ)ల ఆధ్వర్యంలో వెంకట్రావుపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ న్యాయ సేవలు గురించి శనివారం అవగాహన కల్పించారు. విద్యార్థులు ప్రభుత్వ నుంచి పొందాల్సిన కనీస హక్కులు తెలియజేస్తూ వారి కనీస సౌకర్యాలు, బాల కార్మిక నిర్మూలన, బాహ్య ప్రపంచంలో విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల, మహిళల స్వేచ్ఛకు ఎక్కడైనా భంగం కలిగినట్లయితే బాధితులు న్యాయ సహాయం కోసం జాతీయ న్యాయ సేవాధికార సంస్థ టోల్ ఫ్రీ నెంబర్ 15100కు వివరాలను తెలియజేయాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, పోషకులకు జాతీయ న్యాయ సేవాధికార సంస్థ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల హెడ్మాస్టర్లు ఎంఈఓ కొమరయ్య, మయూరి, ఆలంలతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులున్నారు.

## రోడ్ల పక్కన వడ్లరాసులతో వ్యక్తికే గాయాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రేపాక నుండి అరెపల్లె మధ్య రహదారి పక్కన పోసిన వడ్ల కుప్పల వల్ల వాహన దారునికి రాత్రి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం అరెపల్లె కు చెందిన కూస అంజిరెడ్డి తన బైకు పై మార్కెట్ నిమిత్తం రేపాక తన స్నేహితునీతో బయలు దేరాడు. రాత్రి సమయం కావడముతో రోడ్డు పక్కన ఉన్న వడ్ల కుప్ప కానరాకపోవడముతో బైకు అదుపు తప్పి ప్రమాదానికి గురి కాగా అంజిరెడ్డికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం తెలుసుకున్న రేపాక మాజీ ఎంపీటీసీ కథ సుమలత మల్లేశం వెంటనే అంబులెన్స్ సాయముతో బాధితుణ్ణి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జగిత్యాల, రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ తాటిపల్లి గ్రామం లోని శ్రీరామ రైస్ మిల్ సమీపంలో శుక్రవారం రోజున ఓజ్జల గంగాధర్ 55 సంవత్సరాలు, అనే వ్యక్తి తాటిపల్లి నుండి జగిత్యాలకు సి టి 100 బైక్ మీద వస్తుండగా తాటిపల్లి లోని శ్రీరామ రైస్ మిల్ సమీపంలో హోండా కారు ఎదురుగావచ్చి ఢీకొట్టడంతో బలమైన గాయాలు కాగా చికిత్స నిమిత్తం జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి మెరుగైన చికిత్స కోసం జగిత్యాల లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓజ్జల గంగాధర్ రాత్రి సమయంలో మరణించడంతో అందిన ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు

### డ్రగ్స్ నష్టాలపై జిల్లాలో
## విస్తృత ప్రచారం కల్పించాలి

అదనపు కలెక్టర్ డి.వేణు

మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష





పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు, నష్టాల పట్ల జిల్లాల విస్తృతంగా ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ డి.వేణు కలెక్టరేట్‌లో మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డిపిఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాధక ద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదక ద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాల గురించి చేయాల్సిన విస్తృత ప్రచారం వంటి పలు అంశాలను సుదీర్ఘంగా చర్చించారు. అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి 10వ తరగతి చదివే పిల్లలకు, ఇంటర్ పిల్లలకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాల పై అవగాహన కల్పించాలని అన్నారు. టీనేజ్ పిల్లల వ్యవహార శైలి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతర పరిశీలిస్తూ ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలనీ వైద్యారోగ్య శాఖ అధికారులకు సూచించారు. గోదావరిఖని ఆసుపత్రిలో 10 పడకల డీ అడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, అవసరమైన వారికి ఇక్కడ చికిత్స అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ, జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి కల్పన, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నేరాలు-దారుణాలు

## లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు

15 మంది ప్రయాణీకులకు గాయాలు

సదాశివ పల్లిలో వరుసగా రెండు రోజుల్లో రోడ్డు ప్రమాదాలు

మానకొండూర్: ప్రభాతవార్త :





కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం సదాశివపల్లి గ్రామ స్టేజ్ వద్ద శనివారం ఆర్టీసీ బస్సు ముందు వెళుతున్న లారీని ఢీకొనడంతో బస్సులో ఉన్న 15 మంది ప్రయాణీకులకు గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. నిజామాబాద్ 1వ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నిజామాబాద్ నుండి వరంగల్ వైపు వెళుతూ ముందు వెళ్లుతున్న మహారాష్ట్రకు చెందిన లారీని ఆర్టీసీ డ్రైవర్ నిరక్ష్యంతో ఢీకొట్టాడు. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 60 మంది ప్రయాణీకులు ఉండగా వారిలో తడగొండ స్వరూప, కోట రజిత, దేవనేని కుమారి (ఆరేపల్లి ), కోట బబ్లు, పిట్టల రాజమ్మ, పిట్టల రజిత (సుల్తానాబాద్, గొల్లపల్లి ) ఉడత కవిత, శ్రీతన్( అక్కన్నపేట ), కట్ట శ్రీజ, (కరీంనగర్, కిషన్ నగర్) బండి భూదేవి( గుండారం), దండి మహేశ్వరి (కమాన్ పూర్ ), జే.సరళ (బస్ కండక్టర్), సాయి ప్రియ, మోనిక, కుమారస్వామి 15 మంది ప్రయాణీకులు గాయపడినట్లు తెలిపారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మానకొండూర్ సిఐ సంజీవ్ సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాద వివరాలు తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు. సదాశివపల్లి గ్రామంలోని కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై వరుసగా రెండు రోజుల్లో రెండు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. సదాశివ పల్లి లోని జాతీయ ప్రధాన రహదారి అయిన రైస్ మిల్ ఎదుట రోడ్డుపై నిలిపిన వడ్ల లోడు లారీని తెల్లవారుజాము కారు ఢీకొన్న సంఘటనలో నూతన వధూవరులతోపాటు మరో ఇద్దరికి తీవ్ర గాయాల చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే, అలాగే శనివారం బస్టాండ్ చౌరస్తాలో లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్న సంఘటనలో గాయాలయ్యాయని ప్రధాన రహదారిపై వరుసగా రెండు రోజుల్లో రెండు ప్రమాదాలు చోటు చేసుకోవడంతో జాతీయ రహదారిపై ప్రయాణించాలంటే ప్రయాణికులు, వాహనాదారులు జంకుతున్నారు. రెండు వరుస ఘటనలతో పెన్ను ప్రమాదం తప్పిందని, మరో పెను ప్రమాదం జరగకముందే ప్రమాదాల నివారణకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## నృసింహాలయంలో కూచిపూడి నృత్య ప్రదర్శన

ధర్మపురి, ప్రభాతవార్త

ధర్మపురి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ఆవరణలో శనివారం రాత్రి కూచిపూడి నృత్య ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాదాయ శాఖ ఉత్తర్వుల మేరకు హైదరాబాదులోని పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇట్టి ఒడిస్సి కూచిపూడి నృత్య ప్రదర్శనలో చిన్నారుల ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, మాజీ చైర్మన్ సంగనభట్ల దినేష్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, దేవస్థానం అధికారులు, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న తరహా నీటి వనరుల గణన పక్కాగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ ఆదేశముల మేరకు 7 న చిన్న తరహా నీటి వనరుల గణన 202324 రెండవ జలాశయముల గణనపై ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి సమన్వయ సంఘం సమావేశం నిర్వహించారు. సమన్వయ సమీక్షా సమావేశానికి బి.యస్. లత అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అధ్యక్షతన సమన్వయ సంఘం సమావేశం ఉద్దేశాన్ని సభ్యులందరికీ విశదీకరించ వలసినదిగా ముఖ్య ప్రణాళిక అధికారి గుగ్గిళ్ల సత్యం ను ఆదేశించారు. ముఖ్య ప్రణాళిక అధికారి మాట్లాడుతూ కేంద్ర జల వనరుల శాఖ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తముగా ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చిన్న తరహా నీటి వనరుల గణన 2000 హెక్టార్ల లోపు లేదా 4942 ఎకరాలలోపు లోపు ఆయకట్టు గల వనరుల గణన చేయడము జరుగుతుందని తెలిపారు. మొదటి గణన 1986 87 ఆధార సంవత్సరముగ గణన చేయడము జరిగిందని, ప్రస్తుత గణన ఏడవది అని ఈ గణనకు 202324 సంవత్సరమును ఆధారితంగా తీసుకోవడం జరిగిందన్నారు. ఈ గణనతో పాటు, రెండవ జలాశయముల గణన, 1వ స్ప్రింగ్ సేన్సస్ 1వ సేన్సస్ ఆఫ్ మేజర్ మీడియం ఇరిగేషన్ పథకాలు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ గణనకు 2023 24 సంవత్సరము జూన్ 30, నాటికి అన్ని గ్రామాలలో ఉన్న భూగర్భ జల వనరులు, ఉపరితల నీటి పథకాల యొక్క పూర్తి వివరములు సేకరించడం జరుగుతుందన్నారు. 7వ చిన్న తరహా సాగు నీటి వనరుల గణన, 2వ జలా శయముల గణన ఎలాంటి పేపర్ ను ఉపయోగించ కుండా స్మార్ట్ ఫోన్ లోని యాప్ ద్వారా పూర్తిగా డిజిటల్ పద్దతిలో నిర్వహించబడుతాయని, డేటా ఎంట్రీ, స్క్రుటిని తదితర ప్రక్రియలన్నీ మొబైల్ యాప్ ద్వారానే జరుగుతాయన్నారు. 7వ చిన్న తరహా సాగు నీటి వనరుల గణన 2వ జలాశయములు గణన కోసం తహసిల్దార్ ఆఫీస్ లో పని చేస్తున్న గ్రామా పాలన అధికారులు,డి. ఆర్ డి ఓ లో పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ లు ,ఫీల్డ్ టెక్నిషన్లు, మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో పని చేయు చున్న పంచాయతి కార్యదర్శులు వ్యవసాయ శాఖ లో పనిచేయు చున్న ఏ.ఈ.ఓ.లు ఎన్యుమరేటర్లు లుగా, ఏ. ఈ. ఈ. ఇరిగేషన్, మండల ప్రణాళిక గణాంక అధికారులు పర్యవేక్షకులుగా తీసుకోని గణన పూర్తీ చేయాలని తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతు ఈ గణన చాలా సున్నితమైనదని మండల స్థాయిలో గణన చేసి గ్రామా పాలన అధికారులు, పంచాయతి కార్యదర్శులు, ఏ ఈ ఓ లకు, గ్రామీణ అభివృద్ధి శాఖకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ , ఫీల్డ్ టెక్నీషియన్ లకు శిక్షణ తరగతులు పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ గణన ఈ నెల 30, వరకు పూర్తి చేయవలసినదిగా సంబందిత ఎన్యుమరేటర్ల ను సమన్వయ పరచుటకు సభ్యులకు సూచించారు. అందరూ సమన్వయ సంఘ సభ్యులకు తమ శాఖలకు చెందిన పూర్తి సమాచారాన్ని ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్, చిన్నతరహా నీటిపారుదల కార్యనిర్వాహక ఇంజనీర్, జిల్లా భూగర్భజలవనరుల శాఖ అధికారి పంచాయత్ రాజ్ డీ.ఈ.ఈ. ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయం లో పనిచేస్తున్న గణాంక అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## కస్తూర్బా విద్యాలయం,ఆదర్శ పాఠశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



మండలం లోని కస్తూర్బా విద్యాలయం, ఆదర్శ పాఠశాలలో ఖాళీగా వున్న పోస్టుల భర్తీకి అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు. కస్తూర్బా విద్యాలయంలో వంట మనిషి, రాత్రి వాచ్ ఉమేన్ పోస్టులు, ఆదర్శ పాఠశాలలో వాచ్ ఉమెన్ పోస్టులు భర్తీ చేయనున్నట్లు తెలిపారు. వంటమనిషి పోస్టుకు 7వ తరగతి, వాచ్ ఉమెన్ పోస్టులకు 10 తరగతి విద్యార్హత ఉండాలని, దరఖాస్తులు ఈ నెల 19 తేదీ సాయంత్రం లోగా సమర్పించాలన్నారు. పోస్టుల వివరాలకై 8686607856 నంబర్ ను సంప్రదించలన్నారు.

## అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవానికి ప్రణాళిక

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**

అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకొని 12 నవంబర్ 2025 నుండి 19 నవంబర్ 2025 వరకు వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు జిల్లా సంక్షేమ శాఖ అధికారి టి.రవి ఒక ప్రకటనలో తెలిపారు.17 నవంబర్ 2025 న జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వయోవృద్ధుల దినోత్సవ వారోత్సవాల పోస్టర్ విడుదలతో ఈ కార్యక్రమం ప్రారంభం అవుతుందని,18 నవంబర్ 2025 న సంక్షేమ భవన్ లో వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు,19 నవంబర్ 2025 వాకతాన్ ర్యాలీ,మెడికల్ క్యాంపు, 21 నవంబర్ 2025 న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరుగుతుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలిపారు. ఈ సందర్భంగా ములుగు జిల్లాలోని వయోవృద్ధులందరు అధిక సంఖ్యలో పాల్గొని అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ను విజయవంతం చెయ్యవలసినదిగా జిల్లా సంక్షేమ శాఖ అధికారి తెలియజేశారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థలు పుస్తక ప్రదర్శన

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**




58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవములలో భాగంగా 2వ రోజున జిల్లా గ్రంథాలయ సంస్థ ములుగు నందు పుస్తక ప్రదర్శన కార్యక్రమంను నగర పురపాలక సంఘం కమిషనర్ జె.సంపత్ చే ప్రారంభించబడినది. ఈ కార్యక్రమంలో అరుదైన పుస్తకములు,కాంపిటేటివ్ పుస్తకములు, చిన్నపిల్లలకు సంబంధించిన పుస్తకాలు, ఆధ్యాత్మికతకు సంబంధించిన పుస్తకములు ఇతర పుస్తకంలో ప్రదర్శించబడినవి. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలు నవంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే గ్రంథాలయ వారోత్సవాల్లో పాల్గొనాలని కోరినారు.ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు సమ్మక్క, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు

## ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఇంటర్ విద్య కమిషనర్ శ్రీకృష్ణ ఆదిత్య ఆదేశాల మేరకు విద్యార్థులకు ఆధార్లోని పొరపాటు తొలగించేందుకు ఆధార్ సవరణ కేంద్రాన్ని ప్రిన్సిపాల్ గౌసూర్ రెహ్మాన్ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు తమ ఆధార్లోని తప్పుకోవడానికి కల్పించిన ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో గంగా ప్రసాద్, అధ్యాపకులు నటరాజన్, శ్రీనివాస్, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## హలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;**



హలో మాల ఛలో ఢిల్లీ..రాజ్యాంగ హక్కుల సాధన సభ పార్లమెంట్ స్ట్రీట్ జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమం ఢిల్లీలో నవంబర్ 26న నిర్వహించనున్నారుహలో మాల ఛలో ఢిల్లీ కరపత్రం ఆవిష్కరరాజ్యాంగ హక్కుల సాధన సభకు జాతీయ అధ్యక్షులు అద్దంకి దయాకర్ పిల్లి సుధాకర్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పిలుపు మేరకు కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జగిత్యాల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద (తహసీల్ చౌరస్తా ) వద్ద విజయవంతంగా ఆవిష్కరణ చేయడం జరిగినదిఈ కార్యక్రమం లో జిల్లా ఇంచార్జి ఆసాది పురుషోత్తం, జిల్లా అధ్యక్షులు పొనగంటి రాజయ్య,రాష్ట్ర నాయకులు బత్తుల ప్రదీప్, చెనల్ల సుమన్, జవ్వాజి శంకర్, ఎలామాద్రి కిషోర్,కారం ఇంద్రయ్య, దాసరి బాబు, పూలేరి రాము, బైండ్ల రవి, దోస గణేష్ తదితరులు పాల్గొన్నారు

## గంజాయి, మత్తు పదార్థాలపై అవగాహన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**




మండలంలోని అయిలాపూర్ గ్రామంలో గంజాయి, రోడ్డు ప్రమాదాలు, యువతలో పెరుగుతున్న మత్తు పదార్థాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోరుట్ల సీఐ బి. సురేష్ బాబు, ఎస్ఐ రామచంద్రంలు మాట్లాడుతూ డ్రగ్స్ వ్యక్తి జీవితాన్ని శారీరకంగా, మానసికంగా ఎలా నాశనం చేస్తాయో వివరించారు. ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం డ్రగ్స్ వినియోగం, కొనుగోలు, అమ్మకం, రవాణా వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయని ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు అధికారులు యువతను మంచి అలవాట్ల వైపు మళ్లిస్తూ, నశింపజేసే పదార్థాల నుండి దూరంగా ఉండాలన్నారు. ఏవైనా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినప్పుడు వెంటనే పోలీసులను సమాచారమివ్వాలని ప్రజలను కోరారు.


## ఫ్యాక్స్ చైర్మన్ ను పరామర్శించిన జువ్వాడి

**కోరుట్ల, ప్రభాతవార్త:** ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు సాయిని సత్యనారాయణ మాతృమూర్తి సాయిని కళావతి ఇటీవల మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వావిలాల ప్రకాష్, లింగాల హరీష్, పోడేటి దేవయ్య, మానము బుజంగరావు, కడారి సంపత్ రెడ్డి తదితరులున్నారు.

## విద్యుత్ షాక్ తో రెండు నక్కల మృతి



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి మండలంలోని కొండాపూర్ శివారులో విద్యుత్ షాక్ తో రెండు నక్కలు మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. వారి వివరాల ప్రకారంపంట పొలం నుండి వెళుతున్న నక్కలపై ప్రమాదవ శాత్తు విద్యుత్ తీగలు తెగిపడడంతో నక్కులు మృతి చెందినట్లు తెలిపారు.

# ఢిల్లీ తలుపులు తట్టిన మైసమ్మ తల్లి

గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని పట్టణంలోని 46 మైసమ్మ గుడులను కూల్చివేసిన ఘటనపై రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఈ ఘటనకు బాధ్యులుగా ఉన్న అధికారులు అడిషనల్ కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ అరుణశ్రీ, డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి తదితరులపై బలమైన ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసినట్లు బిజెపి రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన భారత లోక్ పాల్, సిబ్బంది మరియు ప్రజా ఫిర్యాదుల మంత్రిత్వ శాఖ, కేంద్ర ప్రజా ఫిర్యాదుల పరిష్కారం, పర్యవేక్షణ వ్యవస్థ (సీపీగ్రామ్స్)కు ఫిర్యాదు సమర్పించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ మరియు చీఫ్ సెక్రటరీలకు కూడా ఫిర్యాదులు పంపినట్లు చెప్పారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మేరుగు హనుమంత్ గౌడ్, కోమల మహేష్, సుల్వ లక్ష్మీ నరసయ్య, ఐత పవన్‌కుమార్‌లు మాట్లాడుతూ!! "హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ గుడులను కూల్చిన అధికారులపై తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలి" అన్నారు. తగిన చర్యలు చేపట్టేవరకు చట్టబద్ధంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. వన్‌టౌన్, ఎన్‌టిపిసి పోలీస్‌స్టేషన్లలో ఇప్పటికే ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ చర్యలు ఆలస్యమవుతున్నట్లు పేర్కొని, అవసరమైతే తెలంగాణ హైకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. గోదావరిఖని ప్రజాభావాలకు విరుద్ధంగా జరిగిన ఈ చర్యలపై అధికారుల నిర్లక్ష్య ధోరణి పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

# స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా ప్రారంభమైన బాలోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల బాలోత్సవం లోని స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా శనివారం ప్రారంభమైంది. మొదటి రోజు ఉపన్యాస పోటీలు, క్లాసికల్ నృత్యాలు, ఫోక్ డాన్స్ సోలో ఆలరించాయి. ముఖ్య అతిథిగా సౌత్ జోన్ చైర్మన్, మాజీ కొండగట్టు ఆలయ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ రాగినేని రవీందర్రావు పాల్గొని విద్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో బహుమతులు పొందే విధంగా విద్యార్థులు వారి సృజనాత్మకతను మరింత పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 12 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఫోక్ డాన్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కే.వనిత, అర్చన, దీపిక, మాధవి, సుహాసిని, అమల, సుధారాణి, రిజ్వానా, సునీత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సన్మానం

గోదావరిఖని, ప్రభాత వార్త:



ఆర్.జీ-1 ఏరియాకు కార్పొరేట్ (ఆర్ అండ్ డి) జిఎంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సి.హెచ్. వెంకటరమణ గారిని ఆర్.జీ-1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్, వివిధ గనులు, విభాగాల అధికారులు సత్కరించారు. ఈ సందర్భంగా జిఎం కార్యాలయ ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో వెంకటరమణ కి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన జిఎం లలిత్ కుమార్ .. ఇంతకుముందు ఆర్.జీ-3 ఏరియాలో ఓసిపి-2 ప్రాజెక్ట్ అధికారి గా ఉన్నప్పుడు వెంకటరమణ చూపిన కృషి, క్రమశిక్షణ ప్రశంసనీయమని అన్నారు. విధుల పట్ల ఆయన చూపిన నిబద్ధత, జాగ్రత్తల వలన కంపెనీకి లాభాలు చేకూరాయని కొనియాడారు. కార్పొరేట్ ఆర్ అండ్ డి జిఎంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో యస్.ఓ. టు జిఎం చంద్రశేఖర్, ఏజెంట్లు చిలక శ్రీనివాస్, వై.రమేష్, అధికారులు సాయి ప్రసాద్, ఆంజనేయులు, రామోహన్‌రావు, ధనలక్ష్మిబాయి, వరప్రసాద్, జితేందర్‌సింగ్, బీమా, లక్ష్మీరాజం, శ్రీధర్, నాగుల వేణు, సాంబశివరావు, వేణు తదితరులు పాల్గొన్నారు.

# స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా ప్రారంభమైన బాలోత్సవం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాఠశాలల బాలోత్సవం లోని స్పందన మోడల్ స్కూల్‌లో కన్నుల పండుగగా శనివారం ప్రారంభమైంది. మొదటి రోజు ఉపన్యాస పోటీలు, క్లాసికల్ నృత్యాలు, ఫోక్ డాన్స్ సోలో ఆలరించాయి. ముఖ్య అతిథిగా సౌత్ జోన్ చైర్మన్, మాజీ కొండగట్టు ఆలయ డైరెక్టర్ జక్కుల దామోదర్ రావు, వైకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు సురేష్, పాఠశాల ప్రిన్సిపల్ రాగినేని రవీందర్రావు పాల్గొని విద్యార్థులు ఇలాంటి పోటీలలో పాల్గొనడం ద్వారా పోటీతత్వం పెంపొందించుకొని రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో బహుమతులు పొందే విధంగా విద్యార్థులు వారి సృజనాత్మకతను మరింత పెంచుకునే అవకాశం ఉంటుందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 12 పాఠశాలలు పాల్గొన్న ఈ పోటీల్లో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఫోక్ డాన్స్ పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కే.వనిత, అర్చన, దీపిక, మాధవి, సుహాసిని, అమల, సుధారాణి, రిజ్వానా, సునీత ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# 17 నుంచి సీసీఐ,మార్కెట్ యార్డు కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 17 నుంచి జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీఐ మరియు ప్రైవేట్ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేస్తూ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. భారత పత్తి సంస్థ పత్తి జిన్నింగ్ మిల్లుల విషయంలో విధించిన నిబంధనలు సడలించే వరకు ఈ నెల 17 నుండి రాష్ట్ర వ్యాప్తంగా సిసిఐ కొనుగోలు, ప్రైవేటు కొనుగోలు పూర్తిగా నిలుపుదల చేస్తున్నట్లు జిన్నింగ్ మిల్లు యాజమాన్యం తెలిపారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. ఆ సీసీఐ కు పత్తి అమ్ముకునే రైతులు తమ యొక్క స్లాట్ బుకింగ్ అయినా కూడా పత్తి తీసుకు రావద్దని తెలిపారు. కొనుగోళ్ల విషయంలో తదుపరి ఆదేశాలు వచ్చేవరకు రైతులు పత్తిని అమ్ముకానికి తీసుకొని రావద్దని కలెక్టర్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ గెలుపుపై కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ఓదెల, ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘనవిజయం సాధించిన సందర్భంగా శనివారం ఓదెల మండల కొలనూర్ రైల్వే గేట్ వద్ద సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి తోపాటు కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో అలాగే హరిపురం గ్రామంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ అలాగే కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో బాణసంచ కాల్చి సంబరాలు చేసి హర్షం వ్యక్తం చేసి స్వీట్ పంచారు ఈ సందర్భంగా గుండేటి ఐలయ్య యాదవ్, గోపు నారాయణరెడ్డి లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ గెలుపు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని బలాన్నిచ్చిందని, ప్రజలు కాంగ్రెస్ నాయకత్వంపై ఉంచిన విశ్వాసానికి ఈ విజయం నిదర్శనమన్నారు. ఈ విజయం భవిష్యత్తులో జరగబోయే స్థానిక ఎన్నికల్లోనూ కాంగ్రెస్కు మరింత ఉత్సాహాన్ని ఇస్తుందన్నారుపెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు ఆదేశాల మేరకు సంబరాలు జరుపుకున్నారు... ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ సామ ఢిల్లీ శంకర్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బైరి రవి గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఎంసి మాజీ డైరెక్టర్ అమ్ముల బిక్షపతి యాదవ్, గాజుల శివశంకర్, కాసారపు శ్రీనివాస్ గౌడ్ దొడ్డ శంకర్ జంగా అజయ్ యాదవ్ గోపు కుమార్ రెడ్డి గోపు తిరుపతిరెడ్డి బండి అనిల్ మోహన్, అసరి ఎర్రయ్య, మకోటి రాజయ్య, అమ్ముల మల్లయ్య, మకోటి రాములు,అసరి కొమురయ్య, గుండేటి సాయిలు, బండి ఐలయ్య, గంట కొమురయ్య, పాలితం పోశమల్లు, గంట లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుని జన్మదిన వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:




పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు, సీనియర్ పాత్రికేయుడు గుడ్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో తోటి పాత్రికేయులు ఆయనతో జన్మదిన కేక్ కట్ చేయించి వేడుకలను చేపట్టారు. పెద్దపల్లి ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గుడ్ల శ్రీనివాస్ ఇలాంటి మరెన్నో జన్మదిన వేడుకలను జరుపుకోవాలని, ఆయురారోగ్యాలను ఆయనకు ఆ భగవంతుడు ప్రసాదించాలని వారు వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొల్లూరి గోపాల్, ఉపాధ్యక్షులు బెజ్జంకి నరేష్, కోశాధికారి ఆరెల్లి మల్లేష్, బొల్లాబత్తుల రాజేందర్, అంకరి ప్రకాష్, గ్రెలెట్టి రాజు, కాల్వ రమేష్, కేతిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, అర్కుట్ మల్లేష్, కొయ్యడ తిరుపతి, కత్తెర్ల తిరుపతి తదితరులున్నారు.

# రోడ్డు ప్రమాదం లో గాయాలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :** మండలం లోని చిల్వాకోడూర్ గ్రామ లోని శివాజీ చౌక వద్ద జరిగిన కారు,ద్విచక్ర వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ఘటన లో ద్విచక్ర వాహనదారులకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సారంగాపూర్ మండలానికి చెందిన రాజ్ కుమార్, రవి లు ద్విచక్ర వాహనంపై గొల్లపల్లి వైపు నుండి వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు చిల్వాకోడూర్ శివాజీ చౌక్ వద్ద అబ్బాపూర్ గ్రామం వైపు మలుగుతుండగా ఇరు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. స్థానికులు 108 అంబులెన్స్ లో జగిత్యాల ఆసుపత్రికి తరలించారు

# ఓదెల మల్లన్న సన్నిధిలో చిందు యక్షగానం

## కళాకారులను అభినందించిన ఎస్ఐ

ఓదెల,ప్రభాతవార్త :



పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం లో ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల కళాకారులచే కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య, ఆలయ ఈవో బి సదయ్య ధర్మకర్తల పర్యవేక్షణలో శనివారం చిందుకళాకారుల చే దేవస్థాన ఆవరణలో సుగుణవతి కథ యక్షగానం నిర్వహించినారు ఆధునిక యుగంలో ఫేస్ బుక్, వాట్సాప్ , యూట్యూబ్ చూస్తున్న కాలంలో యక్షగానం చేస్తున్న వారిని వేషధారణ చూసి భక్తులు వారి చరవాణిలో చిత్రాలను బంధించుకున్నారు ఈ సందర్భంగా స్థానిక ఎస్సై దికొండ రమేష్ కళాకారులను అభినందించినారు కళాకారులు గడ్డం కనుకయ్య, చంద్రయ్య, పిల్లిట్ల అంజయ్య, గడ్డం శంకర్, సంజీవ్, భూషణం ఉన్నారు.

# మెట్‌పల్లి వార్త

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు.

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూస్తామని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు.మండలంలోని చౌలమద్ది గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం ద్వారా మంజూరై,శనివారం గృహప్రవేశం చేసిన రాచర్ల చందన శ్రీనివాసుల గృహప్రవేశ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఇల్లు లేని వారే ఉండకూడదని, అర్హులందరికీ ఇంటి నిర్మాణం చేపట్టాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఏ ఒక్కరు కూడా ఇల్లు లేదు అని చింత పడవద్దనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఇల్లు లేని వారందరికీ కూడా ఇల్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఈకార్యక్రమంతో పాటు ఇదే గ్రామంలో తాతమ్మ ఆలయాన్ని



కృష్ణారావు దర్శించారు.ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,జెట్టి లింగం, మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి ,రేగుంట రాజు, పెల్మ హరీష్ ,తీగల రవీందర్ రెడ్డి,శంకర్, నాగలి గంగారం,గుజ్జరి రాజమణి, కనక గంగారం,నాగలి దశరథ్, టెక్కెర్ల లక్ష్మీరాజం,తాతమ్మ గుడి నిర్మాణ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రం సందర్శన

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ మక్కల కొనుగోలు కేంద్రంను జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి శనివారం సందర్శించారు.ఈసందర్భంగా అక్కడ ఉన్న రైతుల సమస్యలు తెలుసుకుని, మార్క్ఫెడ్ ఏజెన్సీ వారిని పిలిపించుకొని వారి సమస్యలను తెలుసుకొని మక్కలు 800 క్వింటల్ లు జోకబడినవి ఉన్నాయని, మాకు లారీల సమస్య ఉందని చెప్పడం జరిగింది. వెనువెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి లారీలు కావాలని అధికారులకు తెలుపగా..అధికారుల స్పందించి లారీలు పంపిస్తామని మాటే ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈకార్యక్రమంలో మరిపెల్లి మల్లయ్య, బండారి రమేష్ ,సిరిపురం రవీందర్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సోమయ్య, పెరుమల రాజేందర్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బీర్స ముండా 150వ జయంతి

బర్లగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి తాటి మోనిక

వెంకటాపురం, ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా బర్లగూడెం గ్రామపంచాయతీ లో పంచాయతీ కార్యదర్శి తాటి మోనిక అధ్యక్షతన భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి వేడుకను ఘనంగా శనివారం నిర్వహించారు. ముందుగా బీర్స ముండా చిత్ర పటానికి సిద్ధబోయిన సర్వేష్, కొర్స నర్సింహా మూర్తి పూలమాలతో జయంతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి తాటి మోనిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదేశానుసారంగా భగవాన్ బీర్స ముండా జయంతి వేడుకను బర్లగూడెం గ్రామపంచాయతీ లో నిర్వహించినట్లు తెలిపారు. ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి, న్యాయవాది చింత సమ్మయ్య, తుడుందెబ్బ జిల్లా నాయకులు సిద్దబోయిన సర్వేష్, కుచ్చింటి చిరంజీవి కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడారు. తెల్ల దొరల నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన స్వతంత్ర సమర యోధుడు బీర్స ముండా అని కొనియాడారు. జార్ఖండ్ రాష్ట్రంలోని రాంచి సమీపంలోని ఉలి హాట్ గ్రామం లో 1875 నవంబర్ 15 న జన్మించారు అని వారు తెలిపారు. 19 వ శాతబ్ద పు చివరి రోజుల్లో మధ్యప్రదేశ్, జార్ఖండ్, బీహార్, చతీష్గడ్ బ్రిటిష్ వారికీ వ్యతిరేఖంగా జరిగిన మిలినేరియన్ ఉద్యమానికి బీర్స ముండా నాయకత్వం వహించడని అన్నారు. సామ్రాజ్య వాద వలస పాలకుల నిరంకుశంత్వానికి వ్యతిరేఖంగా పోరాటం చేసి భగవాన్ బీర్స గా పేరుగాంచినట్టు వివరించారు. ప్రజల నుండి అధిక పన్నులు వసూలు చేస్తూ, ప్రజలను చిత్రహింసలు గురి చేస్తున్న బ్రిటిష్ వారికీ వ్యతిరేకం గా ఎన్నో పోరాటాలు చేసారన్నారు. రవి హస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యన్ని గడగడలాడించిన మన్యం వీరుడు బీర్స



అని తెలిపారు. 1857 సిపాయిల తిరుగుబాటు కంటే ముందే ఆదివాసీలు తెల్ల దొరల పై తిరుబాటు చేసారని అన్నారు. ఆదివాసీ యోధుల చరిత్రని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సి న బాధ్యత పాలకుల పైన ఉందని గుర్తు చేసారు. ఎంతోమందికి స్ఫూర్తిని ఇచ్చిన బీర్స ముండా స్వతంత్ర పోరాటమే నేడు సెంట్రల్ పార్లమెంట్ లో ఆయన విగ్రహం పెట్టడానికి కారణం అయిందన్నారు. బీర్స ముండా చరిత్రని పాఠ్యంశాల్లో పొందు పర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రకటనలో కోరారు.. మొట్టమొదటిసారిగా బర్లగూడెం గ్రామ పంచాయతీ లో బీర్స ముండా 150 జయంతిని నిర్వహించిన కార్యదర్శి తాటి మోనికకు పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలిపారు.పంచాయతీ ప్రజలకు నిత్యం అందుబాటులో లో ఉంటున్నారని అన్నారు.అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి శ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ పాయం రాంబాబు, పుష్ప, గోపి నాద్, పోతు రాజు, కుచ్చింటి చందర్ రావు, తాటి చందర్ రావు, పాయం రాంబాబు, శ్రీరాములు,రాజు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు..

## రాజీ ద్వారానే సత్వర న్యాయం

సీనియర్ సివిల్ జడ్జ్ నాగేశ్వర్ రావ్



**మెట్ పల్లి కల్చరల్,ప్రభాతవార్త:** పరస్పరం రాజీ పడటం ద్వారానే సత్వర న్యాయం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి డి. నాగేశ్వర్ రావు అన్నారు.శనివారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీర్ఘ కాలికాంగ కేసుల్ని కొట్లాడకుండా, రాజీ చేసుకోవడం ఉత్తమ మార్గం అన్నారు. రాజీ కోసం కక్షిదారుల్లో క్రమంగా వస్తున్న మార్పు అభినందనీయం అన్నారు. అనంతరం జరిగిన ప్రత్యేక లోక్ అదాలత్ లో మొత్తం 92 కేసులు పరిష్కారం చేసారు. ఈ కార్యక్రమం లో జూనియర్ సివిల్ జడ్జి నారం అరుణ్ కుమార్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి,అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, సర్కిల్ ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్,ఎస్ ఐ లు కిరణ్ కుమార్, అనిల్ కుమార్,బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా బిర్సా ముండా 150వ జయంతి వేడుకలు

గోవిందరావుపేట ప్రభాతవార్త :



ఆదివాసి హక్కుల కోసం అప్రతిహతంగా పోరాడి, బ్రిటిష్ వలస పాలనకు వ్యతిరేకంగా ఉద్యమ జ్వాలను రగిలించిన మహాయోధుడు బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం గోవిందరావుపేట మండలంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ములుగు జిల్లా కమిటీ సమావేశం రత్నం రాజేందర్ అధ్యక్షతన జరగగా, పార్టీ కార్యాలయంలో బిర్సా ముండా జయంతి వేడుకలు జరిపారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ,"ఆదివాసీల భూములు, అరణ్యాలు, జీవన విధానాలను కాపాడేందుకు బిర్సా ముండా చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. బ్రిటిష్ దోపిడీకి వ్యతిరేకంగా, ఆదివాసీ గిరిజన సమాజానికి స్వాభిమానం, స్వాతంత్ర్య స్ఫూర్తి నింపిన నాయకుడు ఆయన" అని పేర్కొన్నారు. ఆదివాసీలు ఎదుర్కొంటున్న అటవీ హక్కులు, భూముల రక్షణ, వనరుల వినియోగంపై ప్రభుత్వాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని డిమాండ్ చేశారు. బిర్సా ముండా చూపిన దారి నేటి పరిస్థితుల్లో మరింత అవసరమైందని, ఆయన ఆలోచనలు కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.ఈకార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి బి.రెడ్డి సాంబశివ, కార్యదర్శి వర్గ సభ్యులు కొప్పుల రఘుపతి, జ్ఞానం వాసు, చిట్టిబాబు, జిల్లా కమిటీ సభ్యులు సోమ మల్లారెడ్డి, కట్ల బ్రహ్మాచారి, రత్నం ప్రవీణ్, తీగల ఆగి రెడ్డి, టి.ఎల్. రవి, జజ్జరి దామోదర్, దుగ్గి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు ఆటలు, పాటల పోటీలు

**మంగపేట నవంబర్15, ప్రభాతవార్త.** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవము ను పురస్కరించుకుని, ములుగు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము జిల్లా లో వార్షికోత్సవంలో భాగంగా, శనివారం మంగపేట మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బాయి మహిళా మండలి ఆధ్వర్యంలో నిర్వహించు చున్న వృద్ధాశ్రమం నందు వృద్ధులకు ఆటల, పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని రవి తెలిపారు. ఇందులో భాగంగా వృద్ధులకు రన్నింగ్ , మ్యూజికల్ చైర్,పాటలు, సంగీత పోటీలను జిల్లా సంక్షేమ శాఖ, మహిళ, శిశు వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్యార్యాంలో నిర్వహించడం జరిగినది. ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భముగా వృద్ధులకు పండ్లు పంపిణీ చేయటం జరిగినది. ఈ కార్యక్రక్రములో జిల్లా సంక్షేమం అదికారి, తుల రవి, సీడీపీఓ ప్రేమలత, కార్యాలయపు సిబ్బంది నాగేంద్ర, అఫ్ఆర్ఓ గణేష్, ఆశ్రమ నిర్వాకురాలు కొమురం గిరి సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య సెంటర్ ను తనిఖీ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :

మండలం లోని నర్సాపూర్ గ్రామం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ సెంటర్ ను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాల్ రావు సందర్శించారు. సెంటర్లోని గదులను మందులను రిజిస్టర్లను వీక్షి ంచి అత్యవసర చికిత్స మందులను సమకూర్చుకోవాలని లేని యెడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి తీసుకోవాలని పేర్కొన్నారు . అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని లేనియెడల కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బందిని హెచ్చరించారు. విపరీతమైన చలి ఉన్నందున , ప్రజలు ఎక్కువ సమయము చలిలో గడపకూడదని, శరీరాన్ని కప్పి ఉంచే దుస్తులను మరియు శరీరం వెచ్చగా ఉంచే దుస్తులను వాడాలని కోరారు. వేడిగా ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని ముఖ్యంగా వృద్ధులు పిల్లలు ఈ చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు జలుబు దగ్గు జ్వరం శ్వాస తీసు కోవడంలో ఇబ్బందులు ఉన్నట్ల యితే వెంటనే పిల్లలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారించే చికిత్స చేయించాలని తెలిపారు. ఇట్టి విషయాలను గ్రామాలలో ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటా పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ చీర్ల శ్రీకాంత్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆరోగ్య కార్యకర్త శారద మరియు అశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిన్నారులకు ఎమ్మెల్యే ఏక రూప దుస్తులు అందజేత

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని ముస్కానిపేట అంగన్ వాడి కేంద్రములో ఉన్న చిన్నారులకు శనివారం ఏక రూప దుస్తులు అందించారు. మండల పర్యటనలో భాగంగా ఆయన కేంద్రాన్ని సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అంగన్ వాడి కేంద్ర పని తీరును ప్రశంసించారు. అనంతరం కంది కట్కూరులోఅంగన్ వాడి నూతన భవన నిర్మాణంతోపాటు ఇల్లంతకుంటలో అర్ధంతరంగా ఉన్న భవన పూర్తి పనుల కోసం భూమి పూజ



చేశారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ చంద్రకళ, ఉపాధ్యాయురాలు విజయ, పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, నాయకులు పుష్పలత, జ్యోతి, సత్య, కరుణ పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇండ్లతో పేదింటి కళ సాకారం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఎమ్మెల్యే కవ్వంపల్లి, ఇంచార్జ్ కలెక్టర్ గరిమ అగ్రవాల్రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో పేదల సొంత ఇంటి కల నెరవేరుతుందని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇల్లంతకుంటలో40, ఓబులాపూర్ లో24 ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందించారు. హౌసింగ్ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ ఇల్లును ఎమ్మెల్యే, ఇంచార్జి కలెక్టర్ కలిసి ప్రారంభించారు. ఇంటిలో ఉష్ణోగ్రత కొన్ని డిగ్రీలు తగ్గించేందుకు, స్లాబ్ నిర్మాణ ఖర్చు తగ్గించేందుకు ఫిల్లర్ రూఫింగ్ విధానంలో పూర్తి చేయడాన్ని చూసి అభినందించారు. అనంతారం గ్రామంలో అనూష అనే లబ్ధిదారు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేయగా నూతన గృహ ప్రవేశానికి హాజరయ్యారు. వివిధ దశల్లో



ఉన్న ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫారూఖ్, ఎంపీడీఓ శశికళ, హౌసింగ్ డీఈ ఖాజా ముజఫర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భవన్ లో మండల సమాఖ్య అధ్యక్షుల శిక్షణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



హైదరాబాద్ లోని ప్రజా భవన్ లో శనివారం జరిగిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి మండలాల మహిళా సమాఖ్య అధ్యక్షులు పాల్గొన్నారు. జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షుల శిక్షణ కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖామాత్యులు మంత్రి సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. పేదరిక నిర్మూలన మహిళలతో సాధ్యం అన్నారు.

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా జయంతి వేడుకలను గిరిజన సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం వేడుకలు నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరై బిర్సా ముండా చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన హక్కుల కోసం పోరాడిన ఉద్యమ నాయకుడు బిర్సా ముండా అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీటీడబ్ల్యూఓ సంగీత, ఏఓ రాంరెడ్డి, డీఎం డబ్ల్యూఓ భారతి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బిజెపి ఆధ్వర్యంలో బిర్సా ముండా జయంతి వేడుకలు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



గిరిజన హక్కుల కోసం, అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన మహా వీరుడు బిర్సా ముండా అని బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ అన్నారు . బిర్సా ముండా జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణం అధ్యక్షుడు మాట్లాడుతూ బిర్సా ముండా భారత గిరిజన సమాజ చరిత్రలో అజరామర వీరుడు. ఆయన చేసిన పోరాటం న్యాయం, స్వాభిమానం, దేశభక్తికి ప్రతీక అని అన్నారు. బీజేపీ ఎల్లప్పుడూ గిరిజన అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బ్రిడ్జి పనులు పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

బిక్క వాగుపై అసంపూర్తిగా మిగిలిపోయిన బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయాలనీ ఏ బి వి పి నాయకుడు నాగరాజుతో పాటు యువకులు శనివారం స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వాహనానికి అడ్డు పడ్డారు. మండల పర్యటనలో భాగంగా అనంతారం గ్రామానికి విచేస్తున్న ఎమ్మెల్యే వాహనానికి అడ్డు పడి తమ గోడును విన్నవించారు. త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు. నాగరాజు మాట్లాడుతూ హామీ ఇచ్చి ఇంతవరకు బ్రిడ్జికి తట్టెడు మట్టి కూడా వెయ్యలేదన్నారు. హామీలకు మాత్రమే పరిమితం అయినా అభివృద్ధి పనులు సాగడం లేదని విమర్శించారు. ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమములో హామీ ఇచ్చి ఇప్పటి వరకు ఊసే ఎత్తడం లేదన్నారు. ఇప్పటికైనా బ్రిడ్జి నిర్మాణ పనులు పూర్తి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో వొళ్లాల మధు, ఉతకం వెంకటేష్, వొళ్లాల విన్ను, అల్లెపు కార్తీక్, చొప్పరి కిరణ్ ఉన్నారు.

## పూర్తయిన తాత్కాలిక రోడ్డు పనులు

### యధావిధిగా వాహనాల రాకపోకలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

మూడు నెలల నిరీక్షణ అనంతరం తాత్కాలిక రోడ్డు పనులు పూర్తయ్యాయి. గంభీరావుపేట మండలం లింగన్నపేట వాగు పైనుండి శనివారం సాయంత్రం నుండి వాహనాల రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. ఈ ఏడు కురిసిన భారీ వర్షాలకు నర్మాల ఎగువ మానేరు ప్రాజెక్టు ఉప్పొంగి ప్రవహించి తద్వారా వచ్చిన వరద ఉధృతికి లింగన్నపేట వాగు పై వేసిన తాత్కాలిక రోడ్డు నీటి ప్రవాహానికి కొట్టుకుపోయింది. మండల కేంద్రం మీదుగా సిద్దిపేట కామారెడ్డి ప్రధాన రహదారి రాకపోకలు నిలిచిపోయాయి. వాగు అవతలి వైపున ఉన్న గ్రామాల ప్రజలు విద్యార్థులు మండల కేంద్రానికి రావడానికి నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. వాగు పై నిర్మించ తలపెట్టిన హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం పనులు మూడేళ్లుగా పిల్లర్ దశలోనే ఉండగా ప్రతి ఏటా వరద ప్రవాహానికి తాత్కాలిక రోడ్డు కొట్టుకపోవడము ఇక్కడ ఆనవాయితీగా మారింది. వర్షాలు తగ్గుముఖం పట్టి నీటి ప్రవాహం తగ్గడంతో యుద్ధ ప్రాతిపదికన చేస్తున్న తాత్కాలిక రోడ్డు పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. దీంతో రాకపోకలు యధావిధిగా కొనసాగుతుండడం ప్రాంత ప్రజలు హర్షిస్తున్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగం పేట జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ప్రధానోపాధ్యాయులు గంధ్యాడపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల ఎల్లయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠ్యాంశాలను బోధించారు. విద్యార్థుల బోధన తీరును ఉపాధ్యాయ బృందము పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, శ్రీనివాస్, విజయ, శృతి, శ్రావ్య లతోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## పాదయాత్రను విజయవంతం చేయాలి

గంభీరావుపేట: ప్రభాతవార్త:



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని ఈనెల 18న సిరిసిల్లలో తలపెట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని జిల్లా బిజెపి ఇన్చార్జిలు ఆడెపు రవీందర్, గూడూరి భాస్కర్ లు పిలుపునిచ్చారు. మండల బిజెపి అధ్యక్షుడు కోడె రమేష్ అధ్యక్షతన శనివారము గంభీరావుపేట మండల కేంద్రంలో మండల స్థాయి బిజెపి నాయకుల సమావేశం నిర్వహించగా వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్ద ఎత్తున జరిగే పాదయాత్రలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అదేవిధంగా 19న హుజురాబాద్ లో నిర్వహించే సమావేశానికి ప్రతి బూత్ నుండి బూత్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి సోషల్ మీడియా కన్వీనర్లు సమావేశంలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. సమావేశంలో మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షులు వాజిద్ హుస్సేన్, మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షులు మోహన్, నర్సింలు, నాయకులు గంట అశోక్, గుర్రం నాగరాజుగౌడ్, కావేటి దుర్గేష్, స్వామి, ఆంజనేయులు, సర్వోత్తమ్, రవీందర్, శ్రీనివాస్ చారి, దేవేందర్ యాదవ్, చంద్రం యాదవ్ లతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాలల తనిఖీ

గంభీరావుపేట, ప్రభాతవార్త

: గంభీరావుపేట మండలంలోని గజ సింగవరం జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, సముద్ర లింగాపురం పాఠశాలలను జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్ శనివారము తనిఖీ చేశారు. ఆయా పాఠశాలల్లోని మధ్యాహ్న జోజనంను పరిశీలించి మెనూ ప్రకారము భోజనం అందిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల ఎస్ఐ పరీక్షల ప్రగతిని పరిశీలించారు. పాఠ్యాంశాల వారీగా విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు ఆయా తరగతి ఉపాధ్యాయులు నివృత్తి చేయాలని కోరారు. విద్యాధికారి వెంట మండల విద్యాధికారి గంగారాం పాల్గొన్నారు.



మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో

# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:





జగిత్యాల మండలం రూరల్ తిప్పన్నపేట కల్లెడ హనుమాజీపేట గ్రామాలలో గ్రామపంచాయతీ పాఠశాలలో శనివారం రోజున బాల్యవివాహాల పై మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు పాఠశాలల్లోని విద్యార్థులకి అవగాహన కార్యక్రమం కల్పించి వారికి వ్యాసరచన పోటీలు నిర్వహించి,గెలిచిన వారికి బహుమతులను ఇవ్వడం జరిగింది చిన్న వయసులో వివాహం చేయడం వల్ల అమ్మాయిలు మానసికంగా బలహీనపడతారని బాల్య వివాహాల వల్ల శారీరకంగా జరిగే అనర్థాల పై అవగాహన కల్పించారు బాల్య వివాహాల నిషేధ చట్టం గురించి వివరించి గ్రామాలలో బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయాలని టోల్ ఫ్రీ నెంబర్స్ 181,14567, 1930,సంప్రదించాలని తెలిపారు బాలల పరిరక్షణ కమిటీ పునరుద్ధరించడం జరిగిందని చిన్న వయసులో ఎవరికి వివాహం చేయకూడదని చేస్తే వారిని చట్ట ప్రకారం ఎలా శిక్షిస్తారో తెలియజేసి పోక్సో యాక్ట్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు,సూపర్వైజర్ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులు,పాఠశాలల్లోని టీచర్లు అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పారామెడికల్ సిబ్బంది,గ్రామ పెద్దలు,మత పెద్దలు,పాఠశాలలోని తల్లిదండ్రులు,పాఠశాల విద్యార్థి విద్యార్థినులు మహిళా సంఘం నాయకులు, కిశోర బాలికలు, మహిళలు,పాల్గొన్నారు.

# బీర్పూర్ ప్రాథమిక పాఠశాలకు రాష్ట్రస్థాయి అవార్డు రావటం గర్వకారణం

### ప్రధానోపాధ్యాయులు నిరంతర కృషి వల్లే ఘనత సాధ్యం

### కేడీసీసీ జిల్లా డైరెక్టర్, మండల సింగిల్ విండో చైర్మన్ ముప్పాల రామచందర్ రావు

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం లోని పీ.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాల రాష్ట్రస్థాయిలో పీఎం శ్రీ ఉత్తమ పాఠశాల అవార్డు పొందిన సందర్భంగా బీర్పూర్ మండలం సింగల్ విండో చైర్మన్ మరియు కేడీసీసీ జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్‌రావు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న జూపాక సుదర్శన్ ఎల్.ఎఫ్.ఎల్.హెచ్.ఎం ని మరియు ఉపాధ్యాయ బృందం ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో మారుమూల గ్రామమైన బీర్పూర్ మండలం పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల రాష్ట్రస్థాయిలో ఉత్తమ పాఠశాల అవార్డుగా ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉన్నదని తెలిపారు. బీర్పూర్ పాఠశాలకు ఇంతటి ఘనత దక్కడం చాలా గొప్ప విషయమని ప్రధానోపాధ్యాయుల నిరంతర కృషి వలన ఇంతటి ఘనత సాధ్యమైందని , మండలంలో ప్రవేట్ పాఠశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దుతూ ఉత్తమ విద్యను అందిస్తూ రాష్ట్రస్థాయిలో గ్రామ ప్రతిష్టను రోజురోజుకు పెంచుతున్న ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ను, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను అభినందించి మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీర్పూర్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ హరీష్,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత, మాజీ ఉపసర్పంచ్ చిర్నేని హరీష్ ,ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్, ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి, భోగ నాగరాణి, బి .స్వరూప, బి .లలిత, జి .మోనిక పాల్గొన్నారు.

# చేపల పెంపకంతో అధిక ఆదాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



చేపల పెంపకం ద్వారా మత్స్యకారులు ఆదాయాన్ని గణనీయంగా పెంచుకోవచ్చని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లిసత్యనారాయణ అన్నారు.శనివారం మండలంలోని అనంతగిరి జలాశయములో శనివారం చేపపిల్లలను వదిలారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వమే ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నదని,మత్స్య కారుల అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు.చేపల చెరువులను దళారులకు అప్పగించకుండా మత్స్యకారులే స్వయంగా చేపపిల్లల పెంపకం చేపట్టాలన్నారు.అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.అంగన్ వాడీ కేంద్రాలను ఆధునీకరించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు.రేపాక గ్రామంలో సీసీ రోడ్లు,డ్రైనేజ్ పనులకు భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమాల్లోమండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి,పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అంతగిరి,పార్టీ నాయకులు ఊట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పసుల వెంకటి,ఆకుల సత్యం,పుష్పలత, వెలిచాల జ్యోతి పాల్గొన్నారు.

# శ్రీ శ్రీనివాసంజనేయ భవాని శంకర దేవాలయంలో ప్రత్యేక పూజలు

జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:

జిల్లా కేంద్రంలో టవర్ సర్కిల్ ప్రాంతంలో కూరగాయల మార్కెట్ లోని శ్రీ శ్రీనివాసంజనేయ భవాని శంకర దేవాలయంలో, కొన్ని రోజుల నుండి జరుగతున్న స్వామి వారికీ ప్రత్యేక పూజలు బాగంగా చివరి రోజు శనివారం ఉదయం సత్సంగం, భజనలు, సేవా కాలం, స్థాపిత అష్టోత్తర శతకలిశాభిషేకం, శేషహోమలు, బలిహారణం, మహా పూర్ణాహుతి, కళశ ఉద్వాసన, ఆలయ సంప్రోక్షణ, ఉత్సవమూర్తుల ప్రాణ ప్రతిష్ట మహోత్సవం, శాంతి కళ్యాణం, ఆచార్య రిత్విక్ సన్మానం, మహదాశీర్ వచనం, మహా అన్న ప్రసాదంతో కార్యక్రమం సమాప్తి అయిందని ఈనాటి కార్యక్రమంలో అర్చక బృందం, నంబి నర్సింహ ఆచార్యులు, (చిన్నస్వామి) మేడిపల్లి రాజన్న శర్మ, రుద్రంగి శశాంక మోళి, రుద్రంగి గోపాలకృష్ణ శర్మ, రుద్రంగి అజిత్ శర్మ, కొండపల్లి సురేష్శర్మ, కొండపల్లి సూరజ్ శర్మ, అజయ్ శర్మ, రుద్రంగి రాఘవేంద్ర శర్మ, నంబి విష్ణువర్ధన ఆచార్య, బండపల్లి రాధాకృష్ణ శర్మ, సంధుగుల లక్ష్మణాచార్యులు, సిరిసిల్ల కపిల్ శర్మ,అన్యరాంబట్ల నారాయణ శర్మ, మందిరం భారవి శర్మ, ఆచార్య రాఘవేంద్ర శర్మ, వేద మంత్రాల, గోవింద నామాల మధ్య ఆలయం మారు మ్రాగిందని, వందలాది మంది మాతలు, భక్తులు, పాల్గొని గోవింద నామాలు ఉచ్చరించారని, ఆలయ ఈఓ, ఆలయ కార్య వర్గం, ధర్మ కర్తలు, భక్తులు, మాతలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు తెలిపారు. ఆలయ ఈవో ఎస్. సురేందర్, చైర్మన్ బాసెట్టి లవ కుమార్, గౌరిశెట్టి రాజు, గౌరిశెట్టి గణేష్, బంగ్లా శేఖర్, రాగి వెంకటేశం, వొల్లాల సత్తయ్య, గౌరిశెట్టి సాధన, అను మల్ల ఉమాభారతి, తదితరులు భక్తులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిప్యూటీ సెక్రటరీ ఆకస్మిక తనిఖీ

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్ కె న్ ర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాల ప్రకారం బోర్డు డిప్యూటీ సెక్రటరీ సుందర్ రాఘవ శనివారం ఆకస్మిక తనిఖీ చేసి కళాశాల రికార్డులను, లెక్చరర్ల పనితీరును పరిశీలించారు. కళాశాల అభివృద్ధికి, విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు పలు విలువైన సూచనలు తెలియజేశారు. కళాశాలలో అదనపు తరగతి గదుల అత్యవసర ఏర్పాటు గురించి అధికారులకు సమాచారం ఇస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ దాసరి నాగభూషణం మరియు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## వృద్ధులకు ప్రభుత్వం ఆసరా


జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



వృద్ధ తల్లి దండ్రుల పోషణ, సంక్షేమ చట్టం ద్వారా వృద్ధులకు ప్రభుత్వం ఆసరాగా ఉందని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. శనివారం గాయత్రి అనాథ వృద్ధాశ్రమం లో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వయో వృద్ధుల వారోత్సావాల సందర్భంగా తల్లిదండ్రుల పోషణ, రక్షణ, సంక్షేమ చట్టం పై అవగాహన సదస్సు, వృద్ధులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు చదరంగం, పచ్చీసు, క్యారం బోర్డు పోటీలను పెట్టి విజేత లకు బహుమతులు అందజేశారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ వృద్ధులైన తల్లిదండ్రులను నిరాదారిస్తే 3 నెలల జైలు శిక్ష తో పాటు జరిమానా ఆర్డీవో విధిస్తారన్నారు. మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే తిరిగి తల్లిదండ్రుల పేరిట కలెక్టర్ కు మార్చే అధికారం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, సంక్షేమ శాఖ సూపరేండెంట్ చంద్రమోహన్, ఫీల్డ్ ఆఫీసర్ కొండయ్య, వివిధ సంఘాల ప్రతినిధులు బ్రహ్మయ్య, రాజ్ గోపాల్ చారి, రోహిణి, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మజ సేవలు విశిష్టం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



జగిత్యాల డివిజన్ ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ సిటిజెన్స్ సెక్షన్ సహాయకురాలు పద్మజ నిరాధారణకు గురవుతున్న వృద్ధుల కేసుల పరిష్కారం లో విశిష్ట సేవలు అందించారని పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కొనియాడారు. శనివారం సీనియర్ సిటిజెన్స్ జిల్లా కార్యాల యంలో పద్మజ సీనియర్ సహాయకురాలిగా పదోన్నతి పొంది ఎండపల్లి కి బదిలీ అయిన సందర్భంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ సిటిజెన్స్ జిల్లా కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, ఎఫ్. ఆర్. వో కొండయ్య, ప్రతినిధులు బ్రహ్మయ్య, కరుణ, లక్షి ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

### కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కుక్క,కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు. చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధురాలికి అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారి టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

### విటమిన్ గార్డెన్ పై దృష్టి పెట్టాలి

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు.




హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

# కలెక్టరేట్ను ముట్టడించిన మధ్యాహ్న భోజన కార్మికులు

### హామీలు నెరవేర్చే వరకు సమ్మె ఆగదు

### జిల్లా మధ్యాహ్న భోజన ప్రధాన కార్యదర్శి పూసాల రమేష్




**పెద్దపల్లి, ప్రభాతవార్త:** న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన మధ్యాహ్న భోజన కార్మికుల ఆధ్వర్యంలో ధర్నా చేసి కలెక్టరేట్ ముట్టడించారు. మధ్యాహ్న భోజన జిల్లా ప్రధాన కార్యదర్శి పూసల రమేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వాలు మారిన తలరాత మారడం లేదని, సమస్యలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నాయి తప్ప సమస్యల పరిష్కారానికి ఏ ప్రభుత్వం కృషి చేయడం లేదని, తద్వారా మధ్యాహ్న భోజన కార్మికుల బ్రతుకులు అగమ్య గోచారంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం హయాంలో మధ్యాహ్న భోజన వర్కర్లకు సరైన న్యాయం జరగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నైనా మా సమస్యలకు ఒక పరిష్కారం దొరుకుతోందని అనుకున్నామని, కానీ రెండు సంవత్సరాలు గడిచిన మా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. మా ప్రధాన సమస్యలు అంగన్వాడీ సెంటర్లలో నిత్యావసర సరుకులు ఎలా ఇస్తున్నారో మాకు కూడా అలాగే నిత్యావసర సరుకులు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన వర్కర్లను కార్మికులుగా గుర్తించి నెలకు పదివేల రూపాయల గౌరవ వేదం చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న పాత బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం మా సమస్యలపై సానుకూలంగా స్పందించి పాఠశాలలలోని పిల్లలకు మధ్యాహ్న భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించే వరకు నేటి నుండి నిరవధిక సమ్మె కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల యశోద, రాధమ్మ, లావణ్య, కళావతి, జుబేదా జిల్లావ్యాప్తంగా ఉన్న మహిళా భోజన కార్మికులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు పరిశీలించిన అదనపు కలెక్టర్

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం హిమ్మత్‌రావుపేట గ్రామంలోని ఐకేపీ వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం రోజున జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత సందర్శించారు. పర్యటనలో భాగంగా కేంద్రంలో కొనుగోలు చేస్తున్న ధాన్యంపై నాణ్యత ప్రమాణాల విషయాన్ని సమగ్రంగా విచారించారు. అధికారులతో మాట్లాడి తేమ శాతం, ధాన్యం కుప్పల సంఖ్య, ఇప్పటివరకు మిల్లులకు తరలించిన ధాన్యం పరిమాణం వంటి అంశాలపై వివరాలు తెలుకున్నారు . రైతుల నుంచి ఫిర్యాదులు ఉన్నాయా, కొనుగోలు ప్రక్రియలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా అని కూడా అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వామి, డి.యం. సివిల్ సప్లై జితేంద్ర ప్రసాద్, ఆర్.ఐ. కరుణాకర్, ఏపీఎం మల్లేశం, సీసీ స్వరూప, వీఓఏ రమ, కమిటీ సభ్యులు, రైతులు, మహిళలు హాజరయ్యారు

# స్వర స్నేహం కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బిఎస్ లతాకు ఆహ్వానం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



శ్రీమన్ గోపాల ఆచార్య ఆధ్వర్యంలో జగిత్యాలలో స్వర స్నేహం తరుపున ఈనెల 16 ఆదివారం నాడు పి ఎల్ ఎన్ గార్డెన్ లో జరగబోయే కార్యక్రమానికి మన అడిషనల్ కలెక్టర్ లతా మేడం జగిత్యాల ని తన చాంబర్లో కలిసి స్వర స్నేహం కమిటీ ఆహ్వానించడం జరిగింది. దాంట్లో పాల్గొన్నవారు రచన అధ్యక్షురాలు సింగం పద్మ ఉపాధ్యక్షురాలు శ్రీలత ప్రధాన కార్యదర్శి భానుప్రియ కోశాధికారి శ్రీలక్ష్మి కార్యనిర్వాహక కార్యదర్శి పాల్గొన్నారు

# విద్యార్థులకు సువర్ణ అవకాశం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో 2026 జనవరి 26 రోజున జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలలో ఈ సారి 100 మంది విద్యార్థులచే తెలంగాణ రాష్ట్ర "శాస్త్రీయ నాట్యం పేరిణి. పేరిణి నాట్యకళాదర్శన మేదిని లలితా కళాక్షేత్రం" వారి సహకారంతో ఏర్పాటు చేయనున్నారు ఈ కళా ప్రదర్శన కొరకు ఉచితంగా మేదిని భుజంగరావు నాట్యాచార్యులచే శిక్షణ ఇవ్వనున్నారు.పూర్తి వివరాలకు 9441132186/8979871225 నెంబర్ల నందు సంప్రదించాలని తెలిపారు

# కరీంనగర్ వార్త

## ఆరుగురు దొంగల అరెస్ట్

### 20లక్షల సొమ్ము స్వాధీనం

### వివరాలు వెల్లడించిన సిపి




**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో గత కొన్ని నెలలుగా వరుసగా జరుగుతున్న కాపర్ వైర్ల దొంగతనాలకు చెక్ పెడుతూ పోలీసులు ఆరుగురు దొంగలను పోలీసులు అరెస్ట్ చేశారు.పట్టుబడిన నిందితులను శనివారం కమిషనరేట్ కేంద్రంలో సిపి మీడియా ముందు హాజరు పరిచి వివరాలు వెల్లడించారు. పరిశ్రమలు, వ్యవసాయ బావులు, విద్యుత్ యార్డులు,నిర్మాణ ప్రాంతాల్లో కాపర్ వైర్ల చోరీలు పెరగడంతో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సిపి వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితులు రాత్రి వేళ గస్తీ తక్కువగా ఉన్న ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని కాపర్ వైర్లను కట్ చేసి మోటార్‌సైకిళ్లపై తరలించేవారని విచారణలో తెలిసింది. ఆపై వాటిని స్క్రాప్ వ్యాపారులకు విక్రయిస్తూ భారీ లాభాలు పొందుతున్నట్లు తెలిపారు. నిందితుల కదలికలను గుర్తించిన పోలీసులు దాడులు జరిపి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారని వారి వద్ద నుంచి సుమారు రూ.20 లక్షల విలువైన కాపర్ వైర్లు, కట్ చేసే పరికరాలు,మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. పట్టుబడిన వారిలో మనుపాటి శేఖర్ (36),మనుపాటి సంజీవ్(26),ఉండాటి మహేశ్ (27),బోదాసు కుమార్(33),సాగర్ల రంజీత్ (36),బొడిగే సంపత్ (42) ఉన్నారు.వీరిపై12 కాపర్,కరెంట్ మోటార్ వైర్ దొంగతనాలు,3 పశువులు, పందులు,గొర్రెలుమేకల దొంగతనాల కేసుల మొత్తం 15 కేసులు ఉన్నాయి. పోలీసులు మిస్టరీని ఛేదించి ఆరుగురు నిందితులపై కేసులు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి ఒక బోలెరో వాహనం ఒక అశోక లేల్యాండ్ వాహనం,ఒక మోటార్ సైకిల్,3 క్వింటాళ్ల కాపర్ వైరు మొత్తం కలిపి సుమారు రూపాయలు ఇరవై లక్షల వరకు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు,పరారీలో ఉన్న మిగిలిన 8 మంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు.దొంగతనాల నివారణకు పర్యవేక్షణ పెంచినట్లు తెలిపిన అధికారులు, ప్రజలు అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే సమాచారమివ్వాలని సూచించారు.ఈ సందర్భంగా కేసును ఛేదించిన సిఐలు ప్రదీప్ కుమార్ , సంజీవ్ ఎస్ఐ లు నరేష్ రెడ్డి, వంశీ కృష్ణ సిబ్బంది అనిల్, రాజ్ నాయక్, హేమసుందర్, శ్రీనివాస్, హసనోద్దీన్ , రవీందర్ తదితరులను పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అభినందించారు.

## బ్రిటిష్ నాయకత్వం ఎదిరించిన బిర్సా ముండాస్ఫూర్తి

### అదనపు కలెక్టర్ బిఎస్ లత

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

బ్రిటిష్ నాయకత్వాన్ని ఎదిరించి పోరాడిన మహాయోధుడు భగవానుడు బిర్సా ముండా అని జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లతా పేర్కొన్నారుశనివారం ఆ మహనీయుని 150,వ జయంతి సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ )బి.ఎస్ లత. 25 ఏళ్ల వయసులోనే బ్రిటిష్ సామ్రాజ్యవాదుల దోపిడీకి వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన గొప్ప యోధుడు బిర్సా ముండా. బ్రిటిష్ పాలకులు, స్థానిక భూస్వాములు గిరిజనుల భూములు ఆక్రమించి అనేక దురాగతాలకు పాల్పడుతున్న రోజుల్లో భగవాన్ బిర్సా నాటి సామాజిక ఆర్థిక అన్యాయాన్ని ఎదిరించి నిలిచారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రాజ్ కుమార్ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

-- వొడితల ప్రణవ్

### మార్కెట్ యార్డు, అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

**కమలాపూర్, ప్రభాత వార్త:** రైతుల కోసం నిరంతరం పనిచేసేది, రైతులకు అండగా నిలిచేది కాంగ్రెస్ ప్రభుత్వమని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ పేర్కొన్నారు. శనివారం కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి 79.50 లక్షల నిధులతో నూతన కార్యాలయ భవనం, ప్రహరీ గోడ నిర్మాణానికి ప్రణవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వొడితల ప్రణవ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని మార్కెట్ యార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. రైతుల కోసం నిరంతరం పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని, మార్కెట్ లోకి వచ్చే రైతులకు ఇబ్బంది కలగకుండా సౌకర్యాలు ఉండేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గతంలో ఇదే వ్యవసాయ మార్కెట్ కు పాలకవర్గం లేక ఇబ్బంది పడ్డారని, ఎమ్మెల్సీగా, విప్ గా ఉండి కనీసం పాలకవర్గాన్ని కూడా బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయలేకపోయారని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత త్వరితగతిన జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ లకు పాలకవర్గాలను నియమించి నిధులు కేటాయిస్తున్నామని, ఇదే పని చేసే ప్రజా ప్రభుత్వ



పనితీరుకు నిదర్శనమని అన్నారు.

**-- అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన...**

కమలాపూర్ మండల కేంద్రంలో 12 లక్షలతో నిర్మించే అంగన్‌వాడీ నూతన భవన నిర్మాణానికి ప్రణవ్ శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ ఝాన్సీ, వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య, డైరెక్టర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సత్వర న్యాయం అందించడమే ధ్యేయం

సివిల్ జడ్జి కిరణ్‌కుమార్



**జమ్మికుంట ప్రుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు చేయాలని హైకోర్టుకు స్థానికంగా ఉన్న న్యాయవాదులు వినతి పత్రం అందజేయడంతో హైకోర్టు అధేశాల మేరకు శనివారం హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్‌కుమార్ స్థల పరిశీలన చేసారు. ఈ సందర్భంగా సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సత్వర న్యాయం అందించడమే కోర్టుల ధ్యేయమని, హుజురాబాద్ డివిజన్ పరిధిలోని జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట మండలాలకు చెందిన ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి ప్రతినిత్యం 45కిలోమీటర్లకు పైగా హుజురాబాద్‌కు రావల్సి ఉంటుందని, అన్ని వనరులు సమృద్ధిగా ఉన్న జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు చేసినట్లయితే సమస్యలను సత్వరమే పరిష్కరించవచ్చని ఆయన సానుకూలతను వ్యక్తం చేసారు. ప్రముఖ వ్యాపార కేంద్రంగా ఉన్న జమ్మికుంట పట్టణంలో కోర్టు ఏర్పాటు చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందించడంతో పాటు ఉన్నత అదికారులకు నివేదికను అందజేస్తానని అన్నారు. అంతకుముందు సీనియర్ సివిల్ జడ్జి కిరణ్‌కుమార్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, అశ్రమ పాఠశాల, పాత మున్సిపల్ కార్యాలయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు నూతల శ్రీనివాస్, కోట్లపల్లి శ్రీధర్‌బాబు, మొలుగూరి సదయ్య, అందం వెంకటేశ్వర్‌రావు, కడార్ల సాంబమూర్తి, నక్క సత్యం, నల్ల భూమిరెడ్డి, బత్తుల తిరుపతి, గూడెపు వంశీకృష్ణ, సుకన్య, పద్మలత, పద్మావతి, తాళ్ల శ్రీనివాస్, దూడపాక శ్రీనివాస్, మారెపల్లి శ్రీధర్, ముంజల విజయ్‌లతో పాటు న్యాయవాదులు పలువురు పాల్గొన్నారు.

# ట్రాలీ బోల్తా..

## వ్యవసాయ కూలీలకు తీవ్ర గాయాలు..

క్షతగాత్రులను పరామర్శించిన కాంగ్రెస్ నేత ప్రణవ్..



**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో శనివారం ఉదయం వ్యవసాయ కూలీలు ప్రయాణిస్తున్న ఆటో ట్రాలీ బోల్తా పడి పలువురికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. వీణవంక మండలంలోని ఎల్బాక గ్రామానికి చెందిన 25మంది వ్యవసాయ కూలీలు వ్యవసాయ



పనుల నిమిత్తం జమ్మికుంట మండలం నాగారం గ్రామానికి వెళ్తున్న సమయంలో తనుగుల గ్రామ శివారులో బోల్తా పడి తీవ్ర గాయాల పాలైయ్యారు. డ్రైవర్ అతివేగం, అజాగ్రత్త కారణంగా ట్రాలీ నియంత్రణ కోల్పోయి పడిపోయిందని స్తానికులు తెలిపారు. ఈ సంఘటనలో ట్రాలీలో ఉన్న కూలీలను గ్రామస్తులు తక్షణమే అంబులెన్స్‌కు ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనలో గాయపడిని క్షతగాత్రులను హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ పరామర్శించి, జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గాయపడిన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దొంత రమేష్, సుంకరి రమేష్, దేశిని కోటి, బొంగోని వీరన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# మార్కెట్ల నిర్మాణం కోసం 1.99 కోట్ల నిధులు మంజూరు

**జమ్మికుంటప్రుజురాబాద్, ప్రభాత వార్త:** జిల్లాలోని నాలుగు మున్సిపాలిటిలలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణం కోసం ప్రభుత్వం 1.99 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య అన్నారు. హుజురాబాద్, జమ్మికుంట, చొప్పదండి, కొత్తపల్లి మున్సిపాలిటిలలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్ల నిర్మాణాల కోసం ఈ నిధులను వినియోగించుకోవాలని ఆ ఉత్తర్వులో ప్రభుత్వం పేర్కొందని ఆయన తెలిపారు. ఈ నిధులతో హుజురాబాద్ మున్సిపల్ పరిధిలో కూరగాయల, మాంసం మార్కెట్ అభివృద్ధి కోసం త్వరలో చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ ముది రాజుల కుల దైవం శ్రీ పెద్దమ్మతల్లి నూతన విగ్రహ ప్రతిష్ఠ, దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా శనివారం హుజురాబాద్ పట్టణంలో పెద్దమ్మ తల్లి బోనాలను ముదిరాజులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. దేవాలయ ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకొని గత నాలుగు రోజులగా ముది రాజులు దేవాలయ ప్రాంగణం లో యజ్ఞము, హోమాలను పూజారులు శాస్త్రోతంగా నిర్వహించారు. శనివారం పెద్దమ్మ తల్లికి ముదిరాజు తమ ఇళ్లను శుభ్రం చేసుకుని భక్తిశ్రద్ధలతో బోనంను తయారు చేశారు. సాయంత్రం డప్పు చప్పుళ్లతో బోనంను మహిళలు తలపై పెట్టుకుని ఊరేగింపుగా దేవాలయానికి తరలి వెళ్లారు. బోనాల ఊరేగింపు సందర్భంగా కళాకారులు భక్తి భావంతో నృత్యాలు చేస్తూ దేవాలయం వద్దకు వెళ్లి అమ్మవారికి బోనాలను సమర్పించారు. ఈ సందర్భంగా తమ కుటుంబాలను పెద్దమ్మ తల్లి చల్లగా చూడాలని వేడుకున్నారు. ముదిరాజుల సాంప్రదాయం ప్రకారం దేవాలయం వద్ద పూజారులు శాస్త్రోతంగా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజుల కుల పెద్దలు, మహిళలు, యువకులు, పిల్లలు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేత ప్రణవ్..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో ఒక పత్రికలో విలేకరిగా పనిచేస్తున్న కొలకాని రాజేందర్ మాతృమూర్తి రాధమ్మ గుండెపోటుతో మృతి చెందగా శనివారం హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ రాజేందర్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ తల్లి మృతికి గల కారణాలు అడిగి తెలుసుకుని, ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రతి జర్నలిస్టుకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, దొంత రమేష్, దేశిని కోటి, బొంగోని వీరన్న, సాయిని రవి, గంగారపు మహేష్,గడ్డందీక్షిత్, అజయ్, వినయ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## అంతర్ జిల్లా ఫుట్బాల్ క్రీడా పోటీలు ప్రారంభం

**నల్గొండ టౌన్ నవంబర్ 15, ప్రభాతవార్త:** క్రీడల వల్ల శారీరక దారుఢ్యం తో పాటు, మానసిక వికాసం కలుగుతుందని ఇన్చార్జి డిఆర్ఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ.. క్రీడలతో ఆరోగ్యంతో పాటు, ఉద్యోగ అవకాశాలు పొందవచ్చుని, క్రీడలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జి దగ్గుపాటి విమల, డిస్ట్రిక్ట్ సెక్రటరీ బొమ్మపాల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల జీవిత చరిత్రలతో స్ఫూర్తి పొందాలి

**గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజి రెడ్డి**

**ఉక్కు మనిషికి ఘన నివాళి**

**పెద్దపల్లిలో ఘనంగా యూనిటీ మార్చ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త:

మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజి రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖకు చెందిన మై భారత్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో పెద్దపల్లిలోని ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో యూనిటీ మార్చ్‌ను శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజి రెడ్డి హాజరయ్యారు. ఐటిఐ గవర్నమెంట్ కాలేజ్ నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులతోపాటు ప్రారంభమై గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్రలో విద్యార్థులందరూ దేశ భక్తి నినాదాలను చేస్తూ, ప్లే కార్డ్స్ ప్రదర్శిస్తూ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి చేసిన సేవలు గూర్చి, పటేల్ యొక్క విశిష్టత గూర్చి వివరించారు. ఈ సందర్భంగా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ చిన్నమాయిల్ అంజి రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ సాహసం స్ఫూర్తితోనే కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు భారతదేశాన్ని ఐక్యం చేసిందని తెలిపారు. ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన అతిథులు మరియు విద్యార్థిని విద్యార్థులు ఐక్యత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. మై భారత్ పెద్దపల్లి జిల్లా పాదయాత్ర ప్రోగ్రాం కన్వీనర్ బి.శ్రీనివాస్, మేరా






యువ భారత్ పెద్దపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ యూత్ ఆఫీసర్ ఎం.వెంకట రాంబాబు, మై భారత్ ప్రోగ్రాం అధికారి బి.రవీందర్, ఎన్ఎస్ఎస్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ మనోహర్ శాతవాహన యూనివర్సిటీ, గవర్నమెంట్ ఐటిఐ పెద్దపల్లి వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పెద్దపల్లి డివైఎస్ఓ ఎ.సురేష్, వివిధ కళాశాలల అధ్యాపకులు, అధికారులు, ఎన్‌సిసి విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, భారత్ స్కౌట్ గైడ్ గైడ్స్ విద్యార్థులు, యువజన సంఘాల ప్రతినిధులు, దాదాపు 750 మంది పాదయాత్రలో పాల్గొన్నారు.

## 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**వారోత్సవాల పోస్టరును ఆవిష్కరించిన కలెక్టర్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



ఈ నెల 14 నుంచి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాల పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం కలెక్టరేట్ లోని తన చాంబర్లో ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, సహకార సంస్థల ద్వారా ఆత్మనిర్భర్ భారత్ అనే నినాదంతో సహకార వారోత్సవాలు వారం రోజుల పాటు ఒక్కో అంశంతో నిర్వహించబడతాయని తెలిపారు. 14న కార్యకలాపాల సామర్థ్యం, బాధ్యత, పారదర్శకతను పెంపొందించడానికి డిజిటలైజేషన్ ప్రోత్సాహం, 15న త్రిభువన్ సహకారి విశ్వవిద్యాలయంపరిశోధన, శిక్షణ ద్వారా సహకార విద్య పరివర్తన నిర్వహిస్తామని అన్నారు. 16న సహకార సంఘాల ద్వారా గ్రామీణాభివృద్ధిని బలోపేతం చేయడం, 17న భారతదేశ సహకార సంస్థలకు జాతీయ సహకార విధాన వ్యవస్థ, నిర్మాణాత్మక ఆచరణ ఉంటుందని తెలిపారు. 18న సహకార వ్యవస్థాపకత ద్వారా హస్తకళలు, చేనేత, కార్మిక, మత్స్య సంపదతో సహ యువత, మహిళలు బలహీన వర్గాల సాధికారత సాధించాలని అన్నారు. 19న టూరిజం, ఆరోగ్యం, గ్రీన్ ఎనర్జీ రంగాలలో సహకార సంస్థలుకివెన్ వంటి కొత్త రంగాల్లో సహకార సంఘాల విస్తరణ, 20న ప్రపంచ పోటీ శక్తికి అనుగుణంగా సహకార వ్యాపార నమూనాలలో ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీమాల తదితరులు పాల్గొన్నారు.

# గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు

నూతన సిలబస్‌పై విద్యార్థులకు సూచనలు

గోదావరిఖని, ప్రభాత వార్త:

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం "నూతన సిలబస్‌పై అవగాహన సదస్సు" నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆ కళాశాల ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. బి. హెచ్. మారుతి రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని, విద్యార్థులకు తాజా పాఠ్యక్రమం గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆంగ్ల సాహిత్య పాఠ్యాంశాలను సులభతరంగా అర్థం చేసుకునేందుకు పద్ధతులు . రచయితల ఆలోచనల్ని గ్రహిస్తూ పఠనం చేయడం ద్వారా సాహిత్యానుభూతిని పొందవచ్చని సూచించారు. కొత్త సిలబస్‌పై ఆందోళన చెందకుండా ధైర్యంగా అధ్యయనం చేసి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఏ. సాంబశివరావు అధ్యక్షత వహించారు. విద్యార్థులు ముద్రిత



పాఠ్య పుస్తకాలపట్ల ఆసక్తి కనబరచి, నిపుణుల సూచనలతో పరీక్షలకు విశ్వాసంగా సిద్ధం కావాలని ఆయన ఆకాంక్షించారు. సభకు ఆంగ్ల అధ్యాపకుడు డా. అమ్మినేని సురేష్ స్వాగతం పలికారు. ఆంగ్ల విభాగాధిపతి డా. జీ. సుబ్బారావు మాట్లాడుతూ డా. మారుతి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కేంద్రంగా రామగుండం

గోదావరి ఖని, ప్రభాత వార్త

రామగుండం పట్టణాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశలో ప్రభుత్వ చర్యలు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. వచ్చే జనవరిలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు మూడు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. జాతర ఏర్పాట్లు వేగంగా



కొనసాగుతున్నాయని, సింగరేణి సంస్థ అధికారులు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయని చెప్పారు. విద్యార్థి సంఘ నేత దాసరి విజయ్‌కుమార్, పదకొండో విభాగ నాయకులు, దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారని తెలియ జేశారు. ఎమ్మెల్యే ప్రోత్సాహంతో రామ గుండం ఆధ్యాత్మిక మరియు సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి చెందేందుకు చర్యలు వేగంగా కొనసాగుతున్నాయి.

# పెద్దపల్లి వార్త

## రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుపై ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి నుంచి కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి వరకు 36 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే విజయ రమణారావు రూ.99.69 కోట్ల నిధులు మంజూరు చేయించడంపై మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సమిండ్ల శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేసి, ఈ మేరకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావును శనివారం తన నివాసంలో కలిసి ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే మూడు మండలాల ప్రజల రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.

## ఉద్యోగికి బదిలీ సహజం

**బదిలీపై వెళ్తున్న పిఓకు ఆత్మీయ వీడ్కోలు సన్మానం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది సహజమని పలువురు వక్తలు అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 2కు బదిలీపై వెళ్తున్న ఓసిపి 1 పిఓ జింగిటి రాజశేఖర్‌కు ఆత్మీయ వీడ్కోలు సన్మానం, వారి స్థానంలో నూతన పిఓగా వచ్చిన ప్రవీణ్ వి ఫాటింగ్‌కు ఓసిపి 1 ఉద్యోగులు స్వాగతం సన్మానం చేశారు. ప్రాజెక్ట్ ఆపరేషన్స్ సైట్ ఆఫీస్, బేస్ వర్క్‌షాపుల వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న పిఓ జింగిటి రాజశేఖర్, నూతన పిఓ ప్రవీణ్ వి ఫాటింగ్‌కు అధికారులు, ఉద్యోగులు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ రావుల పాపయ్య, అధికారుల సంఘం ప్రతినిధి మధు, ఐఎన్‌టియుసి కేంద్ర కమిటీ కార్యదర్శి గద్దం తిరుపతి యాదవ్, ఏఐటియుసి ఫిట్ కార్యదర్శి డిటి రావు, వెంకటస్వామి, గని సంక్షేమ అధికారి కోక సాయి స్వరూప్, అధికారులు వ్యబెరి రమేష్, జనార్దన్, కె.వి రమణారెడ్డి, కిషన్, కుందు, అజయ్ కుమార్, మోహన్, పోలు రాజు, ఫణీంద్ర, అబ్దుల్ నబీ, రఘువరణ్, నాయకులు బొడిగం మల్లారెడ్డి, పింగిలి సంపత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొలిపాక సారయ్య, మోత్కూరి సాంబయ్య, ప్రవీణ్ రెడ్డి, రవికుమార్, గంధం శ్రీనివాస్, కల్లేపల్లి రవీందర్, బాలాంకుస్, నరేష్, ఇస్మాయిల్, పోతరాజు రవికుమార్, శ్రీకాంత్రావు, పూర్ణాకర్ జిట్కు శ్రీనివాస్, రాఘవరెడ్డి, చుక్కల కుమార్, మెంగాని కృష్ణ, పి.రవీంద్రరావు వేణుగోపాల్, సత్యారావు, కుందారపు బాపు తదితరులున్నారు.

## మంత్రి వివేక్ కు కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

ఓదెల, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఎలక్షన్ ఇంచార్జ్ గా బాధ్యతను కార్మిక మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కి అప్పగించగా మూడు నెలల నుండి నవీన్ యాదవ్ గెలుపు కొరకు కృషి చేసిన సందర్భంగా ఓదెల కాంగ్రెస్ పార్టీ నాయకులు అల్లం సతీష్ శనివారం మంత్రి వివేకు వెంకటస్వామిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు

# కొండగట్టు అంజన్న దర్శనానికి భక్తుల తాకిడి

మల్యాల , ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయం లో శనివారం భక్తుల రద్దీ పెరిగింది, చలి తీవ్రత పెరగడంతో భక్తులు ఉదయం 9 గంటల తర్వాత నుండి వివిధ ప్రాంతాల నుండి భక్తులు కొండపైకి చేరుకోవడం తో ఆలయంలో రద్దీ పెరిగింది, దీంతో ఆలయ ప్రాంగణంలో భక్తుల సందడి నెలకొనగా శ్రీ



స్వామివారి దర్శనానికి భక్తులు బారులు తీరారు, శ్రీ స్వామివారి దర్శనం తో పాటుగా అనుబంధ ఆలయాల్లో కూడా భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు, త్వరలోనే కార్తీక మాసం మోస్తున్నందున వివిధ ప్రాంతాల నుండి వాహనాలలో కొండగట్టుకు భక్తులు రావడంతో వై జంక్షన్ వద్ద వాహనాలు రద్దీ ఏర్పడింది, కాగా,ఆల్నయ లో దర్శనాల వద్ద అధికారులు, భక్తుల వాహనాల వద్ద పోలీసులు ఎప్పటికప్పుడు రద్దీని క్లియర్ చేశారు

## ప్రపంచ మత్స్యకారుల దినోత్సవమును విజయవంతం చేయండి

**(పెద్ద అడిశర్లపల్లి)15 నవంబర్ ప్రభాతవార్త:** ఈనెల 21న తెలంగాణ ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వేడుకలను ముదిరాజులందరూ ప్రతి గ్రామంలో ముదిరాజ్ జెండాను ఎగరవేసి మత్స్యకారుల దినోత్సవం ఘనంగా జరుపుకోవాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు వెలుగు రవి పిలుపునిచ్చారు, శుక్రవారం నాడు నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జిల్లాబోయిన యాదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి అతిథిలు హాజరైన జిల్లా అధ్యక్షులు వెలుగు రవి ముదిరాజ్, జిల్లా మత్స్య సహకార సంఘం చైర్మన్ కనుకు వెంకట నారాయణ ముదిరాజ్ హాజరై ముదిరాజుల గోడ పత్రికలను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొట్టమొదటి సారి ముదిరాజులే మత్స్యకారులు అనే నినాదంతో ప్రపంచమత్స్యకారుల దినోత్సవం నవంబర్ 21.2014 నాడు ఆవిర్భవించిందని " తెలంగాణ ముదిరాజ్ మహాసభ" ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ప్రభుత్వంను మెప్పించి,ఒప్పించి తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల జీవితాలలో గణనీయ మార్పులు తీసుకొనివచ్చిన తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ , తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బండ ప్రకాష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రతి ముదిరాజ్ గుండెను తాకిందని దాంట్లో ఎటువంటి సందేహం లేదని అన్నారు .గత 68 సంవత్సరాలకు భిన్నంగా 11 సంవత్సరాల ప్రయాణంలో సాధించినవి.కొన్నయినా సాధించాల్సింది ఎంతో ఉందని అందుకోసం తెలంగాణ ముదిరాజ్ మహాసభ జెండాను ముదిరాజుల ఎజెండాను బలంగా ముందుకు తీసుకొనిపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు .తెలంగాణ మత్స్య అభివృద్ధి కోసం తెలంగాణ మత్స్య కోఆపరేటివ్ ఫెడరేషన్కు వెంటనే ఎన్నికలు జరిపి చైర్మన్ మరియు పాలక మండలిని నియమించాలి.గ్రామ మరియు జిల్లా మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలి . తెలంగాణ మత్స్య శాఖకు 3000 కోట్ల రూపాయలు కేటాయించి వివిధ పథకాల ద్వారా మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి . మత్స్యకారుల భరోసా కార్యక్రమం ప్రారంభించి ప్రతి సొసైటీకి ఉచిత చేప పిల్లల బదులుగా నగదు బదిలీ చేయాలని అన్నారు . గౌడ కులస్తులకు మరియు నేతన్నలకు 50 సంవత్సరాలకు ఇస్తున్న వృద్ధాప్య పెన్షన్లను మత్స్యకారులకు కూడా 50 సంవత్సరాలకే వృద్ధాప్య పెన్షన్ ఇవ్వాలని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ మహాసభ నాయకులు, జి రాములు, జినుకల లింగయ్య. సొసైటీ అధ్యక్షులు సైదులు, బద్రి బిక్షం, బద్రి శివ, గుండెబోయిన లింగయ్య, కృష్ణ, వెంకన్న, శ్రీను, నాగేష్, పరమేష్, గణేష్, తదిరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల సమస్యల సాధన కోసము ప్రభుత్వంపై పోరాడుదాం

జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు నాగిళ్ల మురళికార్యదర్శి జె .శేఖర్ రెడ్డి

**నల్గొండ ప్రభాతవార్త నవంబర్ 15.** తెలంగాణ ఎన్జీవోస్ నల్లగొండ జిల్లా కార్యవర్గ సమావేశము శుక్రవారం నాడు స్థానిక టీఎన్జీవో భవనం, నల్గొండ నందు జిల్లా అధ్యక్షులు మరియు జేఏసీ చైర్మన్ నాగిళ్ల మురళి కార్యదర్శి జె. శేఖర్ రెడ్డి నాయకత్వంలో , ఈ సమావేశంలో జరిగింది .ఇట్టి సమావేశంలో జిల్లా అధ్యక్షులు నాగిళ్ల మురళి మాట్లాడుతూ టీఎన్జీవోస్ సభ్యత్వము వివిధ డిపార్ట్మెంట్ల ఉద్యోగస్తులందరూ స్వచ్ఛందంగా సభ్యత్వాన్ని స్వీకరిస్తున్నారని మరియు ఇట్టి సభ్యత్వము అత్యంత కీలకమని తెలియజేశారు. టీఎన్జీవో సంఘము గత 80 ఏళ్ల చరిత్ర కలిగిన సంఘము ప్రతినిత్యము ఉద్యోగుల సమస్యలపై పోరాడి ప్రభుత్వము నుండి చట్టబద్ధంగా ఉద్యోగులకు రావలసిన పెండింగ్ సమస్యలు సాధించడంలో ముందంజ ఉంటుందని తెలియజేశారు. ముఖ్యంగా 2023 నుండి ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన పి.ఆర్.సి వెంటనే అమలు చేయాలని మరియు పెండింగు బిల్లులను మా సొంత డబ్బులైన జి.పి.ఎఫ్ అమోంట్ కూడా విడుదల చేయడంలో సరెండర్ లీవ్ మెడికల్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానిక కోరినారు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సమస్యలపై పరిష్కారం కోసం గా 22 నెలలుగా ఎదురుచూస్తున్నామని చెప్పారు. అనేకసార్లు ముఖ్యమంత్రి కి మంత్రివర్గ ఉప సంఘానికి అధికార కమిటీతో మా కేంద్ర కమిటీ చర్చలు జరిపామని అన్నారు. వారు స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ ఉద్యోగుల సమస్యలు ఇంకా పెండింగ్ లోనే ఉండటము శోచనీయమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల ప్రకారము పెండింగులు బిల్లులను నెలకు 700 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కార్డులను వెంటనే మంజూరు చేస్తామని చెప్పినప్పటికీ 22 నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు దాని ఊసు లేదని తెలియజేశారు. ఈ సందర్భముగా జిల్లా కార్యదర్శి జే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని పెండింగ్ సమస్యల్ని పరిష్కరించాలన్నారు ముఖ్యముగా సీపీఎస్ రద్దుకు కార్యాచరణ మొదలు పెట్టాలన్నారు కొత్త జిల్లాలకు అనుగుణముగా క్యాడర్ స్ట్రెంత్ పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ సమావేశంలో టీఎన్జీవోస్ అధ్యక్షులు నాగేళ్ల మురళి కార్యదర్శి జె శేఖర్ రెడ్డి సెంట్రల్ ఫోరం బాధ్యులు రాష్ట్ర కార్యదర్శి నరసింహ చారి విజయకృష్ణ ఈసీ మెంబర్ అసోసియేషన్ అధ్యక్షులు డిఐ రాజు 11 యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు వివిధ డిపార్ట్మెంట్ల ఫారం అధ్యక్ష కార్యదర్శులు నల్లగొండ అర్బన్ ఏ.లక్ష్మయ్య, వెంకట్ రెడ్డి, మిర్యాలగూడ



అర్బన్ గంగపుత్ర సైదులు, మధుసూదనాచారి, దేవరకొండ బి.రణదీవే, మధు, నల్లగొండ సిహెచ్.రాజశేఖర్, ప్రవీణ్, మిర్యాలగూడ డి.నారాయణ స్వామి, ఎండి. నుశ్రాతలి, నకిరేకల్ ఏ.సురేష్ కుమార్, కే.యాదగిరి, చండూర్ జి.లింగయ్య, కే.నిఖిల్ కుమార్, నిడమనూరు పి.రవీందర్ రెడ్డి, వి.రాజేష్, నాగార్జునసాగర్ రాములు, బి దశరథ, నాంపల్లి గోనవేణు, ఎం జితేందర్, కొండమల్లేపల్లి కత్తుల మనోజ్ ప్రదీప్. డి ప్రవీణ్. జిల్లా కార్యవర్గ ఉపాధ్యక్షులు కే.దశరథ, ఎస్.రమ్య సుధా, ఎం.శ్రీనివాసరావు, పి.ఆంజనేయులు, ఎస్ కే. వహీద్, కే.గోవర్ధన్ రెడ్డి, ఏ.ప్రవీణ్ కుమార్, బి.జయపాల్, పి.నారాయణ రావు, జాయింట్ సెక్రెటరీలు డి.సైదులు నాయక్, ఎండి అన్వర్ పాషా, కే.సునీత, అబ్దుల్ ఖలీల్, పి.వెంకటయ్య, సిహెచ్.శ్రీనివాస్, బి.రణదీవే, ఎస్.పెద్దయ్య, వి. రేబాక, ఎండి జహంగీర్, ఎస్.రామచంద్రయ్య, బి.కిరణ్ కుమార్, కే.బాలకృష్ణ, ఎండి.అజీముద్దీన్, వి.భాస్కర్, ఏ.రామకృష్ణారెడ్డి, డి.లక్ష్మమ్మ, రమాదేవి, కే.ప్రశాంత్ రెడ్డి ఎండి.షఫీ, ఆర్.బిక్షం, జై. అనురాధ ఏ,రాజశేఖర్ రెడ్డి, సబేరా సుల్తానా ఎస్.వెంకట్ రెడ్డి, ఆర్. నరసయ్య. నజీర్ అలీ. ఆర్.సోమేశ్వరి పీ.కమల కే.వరలక్షి ్మ, పి.సంధ్య, బి.రజిత, రవి నాయక్ మరియు వివిధ ఫోరమ్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## అర్హత కలిగిన మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు రుణాలు అందాలి

మల్యాల, ప్రభాతవార్త



అర్హులైన ప్రతి సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణం అందాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏజీఎం శ్రీలత అన్నారు, శనివారం మల్యాల మండల కేంద్రంలోని సేర్ఫ్ కార్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలోని వివోఎ ల ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు, ఈనెల 18న జగిత్యాల జిల్లా కేంద్రంలో రుణమేళ నిర్వహిస్తున్నందున అర్హత కలిగిన ప్రతి మహిళ సంఘ సభ్యురాలికి బ్యాంకు రుణాలను అందజేయాలని, ఈ మేరకు రెండు రోజుల్లో ఆయా సంఘాల డాక్యుమెంట్లను సమర్పించాలని అన్నారు, సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ కుమార్, మల్యాల యూబీఐ మేనేజర్ పాషా, ఏపిఎం దేవరాజ్ సీసీలు కృష్ణమోహన్ ,చిన్న మల్లయ్య, గంగరాజం, అశోక్, లక్ష్మీ నారాయణ, సరిత పాల్గొన్నారు

## నక్కలగండి ప్రాజెక్టులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

వరద పరిస్థితి పై కలెక్టర్ సమీక్ష..

**డిండి, నవంబర్ 15, ప్రభాతవార్త,** డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్ట్, నక్కలగండి తండా ఆర్ అండ్ ఆర్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శనివారం పరిశీలించారు. గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లో వరద పరిస్థితిని ఆమె



పరిశీలించారు. ముఖ్యంగా డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన నక్కలగంటి తాండ, అలాగే రిజర్వాయర్ కట్టను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ పనులు 95 శాతం పూర్తయినందున తక్కిన 5శాతం పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు దిగువ బాగాన ఉన్న రైతులు జిల్లా కలెక్టర్ ను కలిసి ఊట నీటి కారణంగా తమకు ఇబ్బంది కలుగుతున్నదని, తమకు కూడా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇప్పించాలని విజ్ఞప్తిచేశారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, దేవరకొండ ఆర్.డి.ఓ రమణారెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్ భద్రు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ , డి.ఈ. చక్రపాణి, పవన్, తదితరులు ఉన్నారు.



# పేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ**

వేములవాడ, ప్రభాతవార్త:

పేద కుటుంబాల్లో వెలుగులు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 19 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.7లక్షల విలువజేసే, రూరల్ మండల పరిధిలో అర్హులైన 10 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.3.48లక్షల విలువజేసే, అర్బన్ మండల పరిధిలో 16 మందికి మంజూరైన 6లక్షల విలువజేసే ముఖ్యమంరతి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. వేములవాడ నియోజక వర్గంలో ఇప్పటి వరకు సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి ద్వారా రూ.20కోట్ల పైచిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు



తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గత ప్రభుత్వం సిఎంఆర్ఎఫ్ ద్వారా పది సంవత్సరాల్లో 400 కోట్లు పంపిణీ చేస్తే, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, మాజీ కౌన్సెలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.




## భీమేశ్వర ఆలయానికి పోటెత్తిన భక్తజనం

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడలోని శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ బీమేశ్వర స్వామి ఆలయానికి భక్తజనం పోటెత్తారు. కార్తీక మాసం ముగుస్తున్న సందర్భంగా భక్తులు భారీగా తరలివస్తున్నారు. భక్తుల రద్దీ పెరగడంతో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ఆలయ అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టారు. ఆలయ ఈవో రమాదేవి, పట్టణ సిఐ వీరప్రసాద్ కలిసి శనివారం ఆలయ పరిసర ప్రాంతాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. కోడె క్యూలైన్, ఉచిత దర్శనం, రూ.300 ప్రత్యేక దర్శనం, లడ్డూ కౌంటర్, ప్రొటోకాల్ ఆఫీస్ వంటి ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాట్లు సక్రమంగా ఉన్నాయా అనే విషయంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఎల్లాగౌడ్, డిఈ రఘునందన్, ఏఈఓ శ్రావణ్ కుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిడ్ మానేరు బ్యాక్ వాటర్‌లో పంట మునిగి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

వేములవాడ రూరల్ ప్రభాతవార్త



మిడ్ మానేర్ బ్యాక్ వాటర్ ప్రభావిత పట్టా భూముల్లో పంటలు మునిగిపోవడంతో రైతులు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నారని వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ నాయకులు జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించారు. వెంటనే అధికారులు పంట పొలాలను సందర్శించి రైతులకు న్యాయం చేయాలని, అలాగే ముంపు గ్రామాల పెండింగ్ సమస్యలను పరిష్కరించి నిర్వాసితులకు హామీ ఇచ్చిన ఐదు లక్షల నాలుగు వేల రూపాయలు విడుదల చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఎర్రం మహేష్, లింగంపల్లి శంకర్‌తో పాటు పలువురు బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు పట్ల రామన్నపేటలో సంబరాలు

**చందుర్తి అక్టోబర్ 15 ప్రభాతవార్త** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల చందుర్తి మండలం రామ న్నపేట గ్రామంలో కాం గ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భీమ రాజు కనక రాజు ఆధ్వ ర్యంలో శనివారం సంబరాలు జరి పారు, ఈ సందర్భంగా టపాసులు పేల్చి సీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పత్తిపాక రాజయ్య, ముదిగంపల్లి బుచ్చి రాము లు, దుమ్మనర్సయ్య, మెరుగు అరుణ్ తేజ,తిప్పని బాబు, గుడిసె శేఖర్ రాజు, దుమ్మ రాజు, భూమయ్య, తిప్పని రవి,కన్నం రాజయ్య, గడ్డమీది నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల మూసివేత నిర్ణయం సరికాదు

**రాష్ట్ర విద్య పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ**

చందుర్తి,నవంబర్ 15: ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల మూసివేతల నిర్ణయం సరికాదని రాష్ట్ర విద్యా పరిరక్షణ కమిటీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ ప్రొఫెసర్ కె. లక్ష్మీ మ్నారాయణ అన్నారు. శనివారం చందుర్తి మండలం కిష్టంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు లేక మూతపడడంతో కమిటీ సభ్యులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మూతబడ్డ ప్రభుత్వ పాఠశాలలను తెరిపిస్తామని హామీ ఇచ్చారని కానీ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని పేర్కొన్నారు. సుమారు రెండువేల జనాభా కలిగిన కిష్టంపేట గ్రామంలో పాఠశాల మూసివేయడానికి తీవ్రంగా ఖండించారు.పాఠశాలకు వచ్చే విద్యార్థులు సుమారు 200 మంది ఉన్నప్పటికీ ప్రణాళిక లోపంతో పాఠశాల మూసివే యడాన్ని తప్పు పట్టారు. కిష్టంపేట ప్రభుత్వ పాఠశాలలో అన్ని సౌకర్యాలు, ఉపాధ్యాయులు ఉన్నందున జిల్లా విద్యాధికారి,కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని పాఠశాలను పునః ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ అధ్యక్షుడు వై.అశోక్ కుమార్, రాష్ట్ర సహాయ ప్రధాన కార్యదర్శి ఎం.రఘు శంకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కే.రవిచందర్, డిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ బూర సదానందం,జిల్లా ప్రధాన కార్యదర్శి అంజయ్య, డిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి, ఉపాధ్యాయ ఐకాసా జిల్లా కో కన్వీనర్ విక్రుతి లక్షీ మ్నారాయణ, మాజీ సర్పంచ్ కొమ్ము రమేష్ తదితరులు ఉన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయండి

చందుర్తి,నవంబర్15: ప్రభాతవార్త



బీడీ కార్మిక అనుబంధ సంఘాల బహిరంగ సభను విజయవంతం చేయాలని బీడీ కార్మిక ఫెడరేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి రామును అన్నారు. శనివారం చందుర్తి మండల కేంద్రంలో సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడలో ఈనెల 29న నిర్వహించే బహిరంగ సభకు బీడీ కార్మికులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.కార్మికుల సమస్యలను తెలుసుకునేందుకు 14 రాష్ట్రాల ప్రతినిధులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. కూలి పెంపు,బోనస్, పెన్షన్ విధానం,వివిధ అంశాలను ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్జు,వేణు,దర్శనాల లత,ఎడ్ల విజయ, ఆకునూరి శంకరవ్వ తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతుకు ఆర్థిక సాయం

**సెస్ వైస్ చైర్మన్ తిరుపతి**

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:



మండలంలోని నిమ్మపల్లి గ్రామానికి చెందిన కూస రామిరెడ్డి అనే పాడి రైతుకి సెస్ ద్వారా ఆర్థిక సాయం అందజేసినట్లు సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రామి రెడ్డికి చెందిన గేదలు కరెంట్ షాక్ తో చనిపోయాని, రైతుకు భరోసాగా సెస్ సంస్థ ద్వారా రూ. 8 వేల చెక్కును అందజేశామన్నారు. సెస్ సంస్థ రైతులకు అన్ని విధాల సహకరిస్తుందని, ఆపద సమయంలో రైతులకు, విద్యుత్ వినియోదారులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నామన్నారు. ఈ సంస్థ అందరిదని, దీనిని కాపాడుకునే బాధ్యత వినియోగదారులకు ఉందని తిరుపతి అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ గ్రామ ప్రతినిధులు అమరం భాస్కర్ రెడ్డి, చెంచు రాంరెడ్డి, లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,లైన్మెన్ రాములు, సురేష్,నాయకులు గోగు ప్రతాపరెడ్డి, దొంతరవేణి శ్రీనివాస్,నల్ల గోవర్ధన్,కదిరే శ్రీనివాస్,వెంగలి తిరుపతి,గొర్రె శ్రీనివాస్,శీతల మోహన్ లు పాల్గొన్నారు.

## పోడు భూముల సమస్యల సాధన కోసం పోరాటం

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:



పోడు భూముల సమస్యల సాధన కోసం పోరాటం చేద్దామని రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రామీణ పేదల సంఘం అధ్యక్షుడు తాటిపాకల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు.శనివారం కోనరావుపేట మండలం మరిమడ్ల గ్రామంలో పోడు భూ సమస్యపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూములు సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ప్రభుత్వం స్పందించి పట్టాలు జారీ చేయాలన్నారు. పోడు భూములు సమస్యల పరిస్కారం కోసం కలిసి కట్టుగా పోరాటం చేయాలన్నారు.ఈ సమావేశంలో జింక సుధాకర్, కనుమంటూ రాజయ్య కుమ్మరి దిలీప్,అక్క పెల్లి శంకరయ్య, అరక పెల్లి అనిల్, అక్క పెల్లి మైసమ్మ, సవర పెల్లి దేవమ్మ, కొమ్ము భీమాశంకర్ లు పాల్గొన్నారు.

## బాధితు కుటుంబాలకు బియ్యం అందజేత

కోనరావుపేటరూరల్,ప్రభాత వార్త:

ఇటీవల మరణించిన బాధిత కుటుంబాలకు బియ్యం అందజేసినట్లు మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పల్లిమక్త గ్రామానికి చెందిన అనుపాటి లింగారెడ్డి, చిలువేరి ఎల్లయ్యలు మరణించిగా, ఆ కుటుంబాలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహకారంతో ఇంటికో 50 కిలోల బియ్యం అందజేశారు. నాయకులు ఆనందం, అలిపిరి ఆదిరెడ్డి, రాజు, రాజిరెడ్డి, రఫీక్ పలువురు ఉన్నారు.



మంథని వార్త

# ఎమ్మార్వో ఆఫీసును ప్రభుత్వ హాస్టల్లో పెట్టడాన్ని ఆపేయాలి

## రెడ్డి సంక్షేమ భవనంలో ఎమ్మార్వో ఆఫీస్ ను నిర్వహించాలి

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మంథని సమీకృత హాస్టల్ భవనంలో ఎమ్మార్వో ఆఫీస్ నిర్వహణను ఆపివేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యం లో విద్యార్థులతో శనివారం ధర్నా చేశారు. వసతి గృహం నుండి అక్రమంగా అధికారులు పోలీసులను పంపించి సమీకృత వసతి గృహంలో ఎమ్మార్వో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారని వారు ఆరోపించారు. ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడిని ప్రజాసంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్ మాట్లాడుతూ మంథనిలోని సమీకృత హాస్టల్లో 70 మంది విద్యార్థులు ఉంటున్నారనీ సమీకృత డివిజన్ ఆఫీస్ నిర్మాణం చేయడం కోసం ఇప్పుడున్నటు వంటి ఎమ్మార్వో ఆఫీసును సమీకృత బాలుర వసతి గృహంలోకి తరలిస్తున్నారనీ అన్నారు. ఇక్కడ పేద బడుగు బలహీన వర్గాలకు చెందినటు వంటి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారనీ ఇక్కడ ఎమ్మార్వో ఆఫీస్ పెట్టడం వల్ల విద్యార్థులకు చాలా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ నిర్వహణ కోసం ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించినటువంటి భవనాలలో ఆఫీస్ నిర్వహణ చూసుకోవాలని డిమాండ్ చేశారు. ఆఫీస్ నిర్వారణ ఇక్కడ ఎందుకు చేస్తున్నారని అధికారిని అడిగినా కూడా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు చేస్తున్నామని చెప్తున్నారు విద్యార్థులకు ఇబ్బందులు రాకుండా చూసుకోవాల్సిన అధికారులే విద్యార్థులను ఇబ్బందులు పెట్టే విధంగా



వ్యవహరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఎమ్మార్వో ఆఫీస్ నిర్వహణ కోసం రెడ్డి సంక్షేమ భవనం ఐకెపి భవనం కూడా ఉన్నాయి కావున అధికారులు విద్యార్థుల చదువును దృష్టిలో ఉంచుకొని ఎమ్మార్వో ఆఫీస్ నిర్వహణను ఆ భవనాలలో చేసుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో కూడా మంథని ఎస్సి బాలికల హాస్టల్ కూలగొట్టి మంథని మున్సిపల్ ఆఫీస్ కి కేటాయించడం జరిగిందన్నారు .ఇలా కూలగొట్టుకుంటూ పోతే హాస్టల్లో కనుమరుగయ్యే పరిస్థితి ఉన్నదన్నారు. కావున వెంటనే మంత్రి స్పందించి ఆఫీస్ నిర్వహణను హాస్టల్లో కాకుండా వేరే భవనాలల్లో నిర్వహించే విధంగా చూడాలని కోరారు. ఈ ధర్నాకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బందెల రాజకుమార్ నాయకులు తిరుపతి, సందీప్, రాజ్ కుమార్, శ్రీశాంత్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.


## ఓదెల మల్లన్న సన్నిధిలో సత్యనారాయణ స్వామి వ్రతాలు



**ఓదెల ,ప్రభాతవార్త:** ఏకాదశి పవిత్రమైన కార్తీక మాసం సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అతిపెద్ద శైవ క్షేత్రం ఓదెల మండల కేంద్రంలో హరిహర క్షేత్రంగా విరజిల్లుతున్నటువంటి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఆలయ చైర్మన్ చీకట్ల మొండయ్య , కార్యనిర్వాహణ అధికారి బి సదయ్య, పాలకవర్గం పర్యవేక్షణలో శనివారం 116 జంటలుచే సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు వేద పండితులు ఆరుట్ల శ్రీనివాసచార్యులు చే అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, పోత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ స్వామి వారిని దర్శించుకున్నారు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత ప్రాముఖ్యత ను భక్తులకు వివరించారు సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొన్న వారికి శ్రీ సత్యనారాయణ స్వామి వారి ప్రతిమ, పూజా సామాగ్రి అందజేశారు. ఈ కార్యక్రమానంతరం అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమం లో భక్తులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు డి వీరభద్రయ్య, ఏ నరసింహచార్యులు, భవాని, పంచాక్షరి,ఓదెల మాజీ ఎంపిటిసి బోడకుంట లక్షి ్మ చిన్న స్వామి, ఆలయ అధికారులు రత్నాకర్,జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, రికార్డ్ అసిస్టెంట్ మహదేవుని భూమయ్య, ఆలయ సిబ్బంది వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు నాయకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## జకోటియా కవర్ ఫ్యాక్టరీ సందర్శించిన గాయత్రి విద్యార్థులు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



ఇండస్ట్రీయల్ విజిట్‌లో భాగంగా జకోటియా కవర్ ఫ్యాక్టరీని పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యానికేతన్ హైస్కూల్ విద్యార్థులు శనివారం సందర్శించారు. కవర్ల తయారీ విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేశారు. అల్ట్రాటెక్ వంటి సంస్థల కోసం తయారు చేసే కవర్లు, రైస్ బ్యాగులు, అలాగే వివిధ రకాల ఇండస్ట్రియల్ కవర్లు ఎలా రూపుదిద్దుకుంటాయో విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ముడి పదార్థాల వాడకం, కటింగ్, ప్రింటింగ్, స్టిచింగ్, లామినేషన్, చివరి దశ ప్యాకింగ్ వంటి మొత్తం తయారీ ప్రక్రియను నిశితంగా గమనించారు. ఫ్యాక్టరీ సిబ్బంది విద్యార్థులకు యంత్రాల పని విధానం, ఉత్పత్తి, నాణ్యత నియంత్రణపై వివరించారు. ఇండస్ట్రీయల్ విజిట్ ద్వారా విద్యార్థులు పాఠ్య పుస్తకాలకతీతంగా ప్రాయోగిక జ్ఞానం పొందుతారని, పరిశ్రమల పని తీరు, ఉత్పత్తి దశలు, ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొందించడంలో ఈ సందర్శన ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు అన్నారు.

## ఓసిపి 3 గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3లో పని చేస్తూ 2025లో అక్టోబర్ నెల వరకు 150 మాస్టర్ల కంటే తక్కువ హాజరు ఉన్న గైర్హాజరు ఉద్యోగులకు ఓసిపి 3 మేనేజర్ ఆఫీస్‌లో గని సంక్షేమాధికారి పి.సాయికృష్ణ, అజీజ్‌లు 2వ రోజు శనివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. సింగరేణిలో ఉద్యోగం రావడం మీ అందరి అదృష్టమని, మీ తల్లిదండ్రులు ఉద్యోగం చేసిన సమయంలో ఉన్న కష్టమైన పనులు ప్రస్తుతం లేవని, కావున ప్రతి ఒక్క ఉద్యోగి తమ యొక్క హాజరు శాతాన్ని పెంచుకొని సంస్థ అభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. సింగరేణి సంస్థ కల్పిస్తున్న సదుపాయాలు మరెక్కడ లేవని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఇప్పటి నుంచి అయినా ఉద్యోగులు ప్రతినెల 20 మస్టర్ల చేయాలని సూచించారు. రెండు రోజులు పాటు నిర్వహించిన ఈ కౌన్సిలింగ్‌కు 28 మంది గైర్హాజరు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కేంద్ర కార్యదర్శి రాజరత్నం, గని ఓఎస్ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో ఐక్యతా పరుగు

**గోదావరిఖని, ప్రభాత వార్త:** .ఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వెలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్లు శనివారం ఐక్యతా దివస్ సందర్భంగా "ఐక్యతా పరుగు" నిర్వహించారు. డిగ్రీ కళాశాల ప్రాంగణం నుండి ఆర్.టీ.సీ బస్‌స్టేషన్ వరకు విద్యార్థులు నినాదాలతో పరుగు చేశారు.ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్, యూనిట్-1 ప్రోగ్రాం ఆఫీసర్ ఏ.సాంబశివరావు మాట్లాడుతూ ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఐక్యతా భావాన్ని పెంపొందిస్తుందని అన్నారు. పటేల్ స్ఫూర్తిగా అందరూ సుహృద్భావ వాతావరణాన్ని నెలకొల్పాలని పిలుపునిచ్చారు. కులం, మతం అనే తేడాలు లేకుండా భారతీయులందరూ ఒకటేనని, ఐకమత్యమే మన బలమని పేర్కొన్నారు.బస్‌స్టేషన్ దగ్గర ఉన్న డా.బి.ఆర్.అంబేద్కర్ కూడలివద్ద విద్యార్థులు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకుండా ఐక్యతా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా.ఎం.నరేష్, డా.కిరణ్మయి, అధ్యాపకులు డా.సుబ్బారావు, డా.ఏ.సురేష్, అధ్యాపకేతర సిబ్బంది సతీష్, షకూర్ తదితరులు పాల్గొన్నారు.




## ఆయిల్ పామ్ సాగు లాభదాయకం

### ముత్తారం ప్రాథమిక సహకార సంఘం చెర్మన్ అల్లాడి యాదగిరిరావు

ఆయిల్ పామ్ సాగుపై అవగాహన

**ముత్తారం, ప్రభాతవార్త:**



ఆయిల్ పామ్ సాగు లాభదాయకమని ముత్తారం ప్రాథమిక సహకార సంఘం చెర్మన్ అల్లాడి యాదగిరి రావు అన్నారు. ముత్తారం రైతు వేదికలో వ్యవసాయ, ఉద్యాన శాఖలు, సహకార సంఘం, తిరుమల ఆయిల్ కం ఇండియా ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సొసైటీ పరిధిలోని గ్రామాల్లో ఈ రబీ కాలానికి 100 ఎకరాల్లో పామాయిల్ పంట సాగు చేపడుతామని, రైతులు కొత్త తరం పామాయిల్ పంటను సాగు చేసి అధిక లాభాలు పొందవచ్చన్నారు. సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ముందుకు రావాలని, ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, పండిరచిన పంటను అమ్ముకోవడానికి ఎటువంటి ఇబ్బందులు ఉండవని, ఇప్పటికే జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలో 600 ఎకరాల్లో ముత్తారం మండలంలో సాగు చేస్తున్నామని, ముత్తారం మండలంలో 20252026 సంవత్సరానికి గాను మరో 400 ఎకరాలకు పైగా పామాయిల్ పంట సాగు చేపట్టి వెయ్యి ఎకరాలను పూర్తి చేసుకుంటామని అన్నారు. అనంతరం మండల వ్యవసాయాధికారి జె.అనూష మాట్లాడారు. రైతులందరూ ఆయిల్ పామ్ పంట సాగు వైపుకు మొగ్గు చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేందర్ రెడ్డి, సిఇఓ ప్రసాద్, ఎఇఓలు సౌమ్య, హారిక, శ్రీలేఖ, హెచ్ఇఓలు రాజశేఖర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, ప్రాథమిక సహకార సంఘం కార్యనిర్వాహక అధికారి ప్రసాద్, కంపెనీ ఫీల్డ్ స్టాప్ అజయ్, రంజిత్, ప్యాక్స్ వైస్ ౘెర్మన్, డెరెక్టరు రైతులున్నారు.

## తల్లి జ్ఞాపకార్థం విద్యార్థులకు ఉపకరణాలు పంపిణీ

**మంథని రూరల్ ప్రభాతవార్త:**



తన తల్లి జ్ఞాపకం పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఉపకరణాలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహారావు శనివారం పంపిణీ చేశారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆరెంద లో విద్యార్థులకు టై,బెల్ట్,ఐడి కార్డ్, హౌస్ రిప్రెజెంటేషన్ బ్యాడ్జ్ లు స్పోర్ట్స్ టీషర్ట్ లు ప్యాంట్లను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు పంపిణీ చేశారు.తమ తల్లి ఈదులపల్లి విజయలక్ష్మి స్మారకార్థం విద్యార్థులకు పై సామాగ్రిని వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి ఈదులపల్లి సత్యనారాయణ రావు జ్ఞాపకంగా గతంలో ప్రాథమికోన్నత పాఠశాల చిల్లపల్లి యందు ఇదేవిధంగా వివిధ సామాగ్రి ఉపకరణాలను వితరణ చేశానని, ఇదే విధంగా ఇప్పుడు కూడా తమ తల్లి పేరిట ఆరెంద పాఠశాల యందు వితరణ గావించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు తనకు తోచిన ఇట్టి చిన్న సహాయాన్ని అందించడం తనకు చాలా సంతృప్తికరంగా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. తమ ఆరెంద పాఠశాల విద్యార్థులకు వారు గావించిన వితరణ పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆశిస్తూ వారి ఈ సహాయాన్ని సిఆర్పి మల్లయ్య, ఉపాధ్యాయులు బి శ్రీలత, సువార్త, శ్రీవాణి, గియాజుద్దీన్, సహేందర్,మమత,జి శ్రీలత, అమన్, ఏ ఏ పి సి చైర్మన్ ప్రేమలత, గ్రామస్తులు విద్యార్థులు కొనియాడారు.

# ఔట్ సోర్సింగ్ నియామకాలలో అధికారుల ఇష్టారాజ్యం

**మైనారిటీ గురుకులం లో సీనియర్ను పక్కనపెట్టి జూనియర్‌కు ఉద్యోగం కట్టబెట్టిన వైనం**

**ఏడాది కాలంగా న్యాయం కోసం పోరాటం**

**మంత్రి ఆదేశించినా కాలయాపన చేస్తున్న అధికారులు**

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఔట్సోర్సింగ్ ఉద్యోగ నియామకాలలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సీనియర్ ని కాదని జూనియర్ కు ఉద్యోగం ఇవ్వడంతో సంవత్సరం కాలంగా కార్యాలయం చుట్టూ తిరుగుతూ బాధితుడు న్యాయపోరాటం చేస్తున్నాడు. అక్రమంగా ఉద్యోగ సాధించిన వారిపై చర్యలు తీసుకుని తనకు ఉద్యోగం ఇప్పించాలని జిల్లా రాష్ట్రస్థాయి అధికారులకు విన్నవించుకున్నాడు. సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశించినప్పటికీ ఖాళీ ఏర్పడితేనే ఉద్యోగం ఇస్తామని కాలయాపన చేస్తూ బాధితునికి న్యాయం జరగకపోవడంతో విసిగివేసారిన బాధితుడు శనివార గొల్లపల్లి మండల కేంద్రంలో విలేకరులతో తన గోడు ను వెళ్ళబోసుకున్నాడు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని భీమరాజు పల్లి కు చెందిన తోగిటి గణపతి మెట్పల్లి మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా మూడు సంవత్సరాల ఏడు నెలలు విధులు నిర్వహించారు. గత సంవత్సరం రెగ్యులర్ ఉపాధ్యాయుడు రావడంతో పాఠశాల విధుల నుండి గణపతిని తొలగించారు. అదే సమయంలో జిల్లా కేంద్రంలోని జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం భీంరాజ్‌పల్లికి చెందిన తొగిటి గణపతి మెట్‌పల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా మూడు సంవత్సరాల 7 నెలలు విధులు నిర్వహించాడు.గత సంవత్సరం రెగ్యులర్ ఉపాధ్యాయుడు రావడం తో గణపతిని విధుల నుంచి తొలగించారు. అదే సమయంలో జిల్లా కేంద్రంలోని మైనార్టీ గురుకుల పాఠశాల జగిత్యాల బాయ్స్-1లో పీజీటీ తెలుగు ఉపాధ్యాయులు జేఎల్‌గా ప్రమోట్ అయినందున ఖాళీ ఏర్పడింది. దానికి హెడ్ ఆఫీస్ రూల్స్ ప్రకారం జిల్లాలో మైనార్టీ పాఠశాలల్లో పనిచేసిన వారిని సీనియార్టి ప్రతిపాదికన భర్తీ చేయాల్సి ఉంటుంది. కానీ అప్పుడు ఆర్ఎల్‌సీగా విధులు నిర్వహించిన దాసరి రాజేందర్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి చిత్రు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా రెండు సంవత్సరాల సీనియార్టి కలిగిన సుదర్శన శర్మను నియమించుకున్నారని బాధితుడు వాపోయారు. అదే సమయంలో అదే పాఠశాలలో నియమించిన ఆర్ట్ టీచర్ నియమకం కూడా వారికి నచ్చిన వారికే ఇవ్వడం జరిగిందని వాపోయారు. అట్టి ఆర్ట్ ఉద్యోగానికి గతంలో కోరుట్ల మైనార్టీ పాఠశాలలో పనిచేసిన చంద్రశేఖర్ అనే ఉపాధ్యాయుడు విద్యార్థులను విచక్షణ రహితంగా కొట్టడంతో పై అధికారులు ఎంక్వైరి జరిపి అతన్ని విధుల నుంచి తొలగించారన్నాడు. ఆర్ఎల్‌సీ దాసరి రాజేందర్ అదే వ్యక్తిని తిరిగి టీచర్‌గా నియమించుకున్నారు. ఈ అక్రమ నియమకాలపై ఆరు నెలల క్రితమే జిల్లా మైనార్టీ సంక్షేమాధికారికి ఫిర్యాదు చేసినా స్పందన లేదని తెలిపారు. ఆగస్టు నెలలో ఆర్టీఏ కింద దరఖాస్తు చేసుకున్నా జిల్లాస్థాయి అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని వాపోయారు. రాష్ట్రస్థాయి అధికారులను కలిసి న్యాయం చేయాలని విన్నవించగా జిల్లా మైనార్టీ అధికారికి మోఖిక ఆదేశాలు ఇచ్చారన్నారు. ఆలస్యం కావడంతో అప్పటి మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను కలిశానని, వెంటనే స్పందించిన మంత్రి సీనియర్టి ఉన్న గణపతిని ఉద్యోగంలో నియమించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ నెల రోజులు గడిచినా కాలయాపన చేస్తున్నారని వాపోయారు. ఖాళీ ఏర్పడితే తప్ప ఉద్యోగం ఇవ్వలేమని నిరక్ష్యంగా అధికారులు సమాదానం చెబుతున్నారని తప్పుడు మార్గంలో నియమించబడిన వారిని తొలగించి అట్టి ఉద్యోగాల్లో రెండింటికి అర్హత ఉన్న నాకు ఏదైనా ఒక ఉద్యోగం కల్పించి న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు. గత సంవత్సరం కాలంగా ఉద్యోగం కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నానని, అట్టి ఉద్యోగం నాకు ఇవ్వకుండా నన్ను మానసికంగా, ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేసిన ఆర్ఎల్‌సీ దాసరి రాజేందర్, డీఎండబ్ల్యూవో చిత్రులపై చర్యలు తీసుకోవాలని వేడుకున్నారు.

## రాముని గుండాల కొండపై 19న సామూహిక సత్యనారాయణ వ్రతం

గోదావరిఖని, ప్రభాత వార్త:



లోక కళ్యాణార్థం రాముని గుండాల కొండపై ఈ నెల 19న ఉదయం 10 గంటలకు సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించాలని నిర్ణయించామని బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు ఒజ్జెల వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం పవర్‌హౌజ్ కాలనీలోని కాశీ విశ్వేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసం సందర్భంగా ధనుర్బాన రామాంజనేయ స్వామి ఆలయ ట్రస్ట్ చైర్మన్ మనాలి ఠాకూర్, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆధ్వర్యంలో ఈ వ్రతం జరగనున్నట్లు వివరించారు. ఈ వ్రతం అనంతరం కొండపైనే కార్తీక భోజనాలను కూడా ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.సామూహిక వ్రతంలో పాల్గొనదలచిన జంటలు ఈ నెల 18న సాయంత్రం లోపు సమాచారం అందించాలని ఆయన కోరారు. వ్రతానికి అవసరమైన పూజా సామగ్రిని ట్రస్ట్ తరఫున ఉచితంగా అందజేస్తామని తెలిపారు. వ్రతసభలో పాల్గొనేవారు సాంప్రదాయ దుస్తులు ధరించి రావాలని సూచించారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి బ్రాహ్మణ సంఘం సభ్యులు, లారీ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఏర్పాట్లు జరుగుతున్నాయని వెల్లడించారు...

## ఎన్‌టిపిసి, పెద్దపల్లి పర్యటనకు ఎస్సీ ఎస్టీ కమిషన్లు

గోదావరిఖని, ప్రభాత వార్త:




జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వాన, సభ్యులు వడ్డేపల్లి రామచందర్ సహా మరో ఇద్దరు సభ్యుబీలు ఈ నెల 16న పెద్దపల్లి జిల్లాకు రానున్నారు. వీరు ఎన్‌టిపిసి ప్రాంగణంలోని జ్యోతి భవన్ అతిథి గృహంలో అందుబాటులో ఉండే అవకాశం ఉంది. కమిషన్ కార్యదర్శి స్థాయి అధికారులు కూడా వీరితోపాటు వస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణిగుంట్ల ప్రవీణ్ మరికొందరు సభ్యులు ఈ నెల 17న పెద్దపల్లి జిల్లాలో పర్యటించనున్నారు. వీరు గోదావరిఖని ఇల్లందు అతిథి గృహంలో తలదాల్చనున్నారు. సింగరేణి, ఎన్‌టిపిసి, ఆర్ఎఫ్‌సిఎల్ వంటి పరిశ్రమల్లో ఎస్సీ ఎస్టీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను దళిత సంఘాల ప్రతినిధులు, కార్మిక నాయకులు కమిషన్ ప్రతినిధుల దృష్టికి తీసుకురానున్నారు.జిల్లాలో దళితులపై జరుగుతున్న దాడులు, ఎస్సీ ఎస్టీ చట్టం కింద నమోదైన కేసులపై పోలీసు శాఖ, జిల్లా యంత్రాంగం ప్రవర్తనపై వివరాలను కూడా కమిషన్ల ముందుంచనున్నారు. బక్కి వెంకటయ్య నేతృత్వంలోని రాష్ట్ర కమిషన్ మంథని బాలుర గురుకుల పాఠశాల, రామగుండం మండలంలోని బాలికల గురుకుల పాఠశాలను పరిశీలించనుంది.జాతీయ కమిషన్‌ను కలవాలనుకునేవారు సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌తో, రాష్ట్ర కమిషన్‌ను కలవాలనుకునేవారు సభ్యుడు కొంకటి లక్ష్మీనారాయణతో సంప్రదించవచ్చని జిల్లా కమిటీ సభ్యుడు బొంకూరి మధు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మైస రాజేశ్ తెలిపారు.

## రైతుల లబ్ధి కోసమే వరి కొనుగోలు కేంద్రాలు

ధర్మపురి,ప్రభాతవార్త.

రైతుల లబ్ధి కోసమే ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని, ఇట్టి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగించుకోవాలని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య అన్నారు. ధర్మపురి మండలం తిమ్మాపూర్ గ్రామంలో గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని పలు గ్రామాల్లో శనివారం వరి కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధర లభిస్తుందని సూచించారు. ఈ కార్య క్రమంలో సహకార సంఘం ఉపాధ్యక్షులు. గటికె సత్తయ్య, సహకార సంఘం అధికారులు, పాలకవర్గం సభ్యులు పాల్గొన్నారు.



# ధర్మపురి వార్త



## ఖాళీల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానం

గొల్లపల్లి, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల బాలికల వసతిగృహం , కేజీబీవీ బాలికల పాఠశాల లో ఖాళీగా ఉన్న పోస్టుల నియామకం కొరకు అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ చెరుకు రాజన్న శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కేజీబీవీ పాఠశాలలో అకౌంటెంట్ 1, ఆదర్శ పాఠశాల వసతి గృహం సంరక్షకురాలు 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.అర్హతలు అకౌంటెంట్ కి గ్రాడ్యుయేషన్ ఇన్ కామర్స్ మరియు సర్టిఫికెట్ కోర్స్ ఇన్ బేసిక్ కంప్యూటర్ స్కిల్స్, సంరక్షకురాలు పోస్టుకి డిగ్రీతోపాటు బి.ఎడ్ లేదా డీఎడ్ కలిగి ఉండాలని 25 నుండి 40 సంవత్సరాల వయసు కలిగి ఉండాలన్నారు. రెండు పోస్టులకు స్థానిక మహిళలు అర్హులన్నారు. అర్హత కలిగిన వారు ఈనెల 18వ తేదీ మంగళవారం సాయంత్రం నాలుగు గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాధికారి సూచించారు. త్రీ మెన్ కమిటి (మండల విద్యాధికారి, తాహసిల్దార్, మండల అభివృద్ధి అధికారి)ఆద్వర్యం లో నియామకం చేయడం జరుగుతుందన్నారు.దరఖాస్తులు మండల విద్యాధికారి కార్యాలయం లో సమర్పించాలన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.1.50లక్షల విరాళం అందజేత

ముత్తారం, ప్రభాతవార్త:



ముత్తారం మండలంలోని అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ సోదర్యుడెన ఎన్‌ఆర్ఐ దొడ్డ సమ్మయ్య శ్రీ దేవి దంపతులు రూ.1.50లక్షల విరాళం అందజేశారు. గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ కోదండ రామాలయం, అయ్యప్ప స్వామి దేవాలయ కోసం ఈ విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు శనివారం అందించారు. విరాళాన్ని అందించిన ఎన్‌ఆర్ఐ దొడ్డ సమ్మయ్య శ్రీ దేవి దంపతులు ఆలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేస్తూ భగవంతుని ఆశీస్సులు వారిపై ఉండాలని వేడుకున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

గొల్లపల్లి, ప్రభాతవార్త :

గొల్లపల్లి ఫాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పరిశీలించారు.మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు, మరియు రాపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సందర్శించి కొనుగోలు కేంద్రాల పనితీరును సమగ్రంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ ధాన్యం బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా కొనుగోలు జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం చేయకుండా వెంట వెంటనే రైస్ మిల్లు లకు తరలించే లా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాల రవాణా ప్రక్రియలో అంతరాయం లేకుండా అధికారులు మిల్లర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ధాన్యాన్ని విక్రయించేందుకు వచ్చిన రైతులకు ఇబ్బంది కలగకుండా చూడాలని అవసరమైన సిబ్బందిని ఉంచాలన్నారు.కలెక్టర్ వెంట డిఎస్ఓ జితేందర్ రెడ్డి, డిపిఓ మనోజ్ కుమార్, తాహసిల్దార్ ఎండి మజీద్, వ్యవసాయ అధికారి కరుణ ఫాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ నీటి సరఫరా లో మూడు రోజులు అంతరాయం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల జిల్లా వెంకట్రావుపేట గ్రామం, మెట్పల్లి మండలం సమీపంలో ఏర్పడిన మిషన్ భగీరథ పి సి సి పి పైప్ లైన్ లీకేజ్ మరమ్మతు కారణంగా 2025 నవంబర్ 17 నుండి నవంబర్ 19 మూడు రోజులతో పాటు, కోరుట్ల, జగిత్యాల ,ధర్మపురి నియోజకవర్గం వెల్గటూర్, ధర్మారం, ఎండపల్లి మండలాలు మినహాయించి పరిధిలోని వున్న గ్రామాలకు మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీరు నిలిపివేయబడుతుందని , కావున మీ గ్రామంలో,మున్సిపాలిటిలో వున్న బోరు లేదా బావి నీరు ఉపయోగించుకోనుటకు తగు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకొని అందరూ సహకరించాలని జగిత్యాల కార్యనిర్వాహక ఇంజనీరు,మిషన్ భగీరథ గ్రిడ్ డివిజన్ ఎం జానకి విజ్ఞప్తి చేశారు

# తక్కువ ఖర్చుతో ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

### పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు

### పంట మార్పిడితో భూములు సారవంతంగా మారుతాయి

సుల్తానాబాద్, ప్రభాతవార్త



తక్కువ ఖర్చుతో ఆయిల్ ఫామ్ సాగుతో అధిక దిగుబడి పొంది లాభాలు పొందవచ్చునని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు అన్నారు. మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు వరితో పాటు ఆరుతడి పంటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఆరుతడి పంటల ద్వారా అధిక లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. నిత్యం వరి వేయడం ద్వారా భూమిలో ఉన్న సారవంతం పూర్తిగా పోయి భూములు సౌడు భూములుగా మారుతున్నాయని అన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని అధిక యూరియా వాడడం ద్వారా దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. రైతులకు ఉన్న భూములలో కొంత భాగం ఇతర పంటలకు మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు శాస్త్రజ్ఞుల సూచనల మేరకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఖర్చు తక్కువగా ఉండి ఆదాయం ఎక్కువగా వస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ ఫామ్ సాగుతో 35 సంవత్సరాలు లాభాలు అర్జించవచ్చునని పేర్కొన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలను ఉచితంగా అందిస్తుందని 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తుందని పేర్కొన్నారు. చీడ పీడల బెడద ఉండదని తుఫాను లాంటి వాడిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర్ పంటలు వేసుకోవచ్చు అని సూచించారు. అలాగే రైతులందరూ వాతావరణానికి అనుగుణంగా అనురాధ కార్తిలోనే నార్లు పోయాలని రైతులను కోరారు. ఆయిల్ ఫామ్ ద్వారా రైతులకు ఒక్క ఎకరాకు ఒక లక్ష రూపాయల ఆదాయం చేపడుతుందని పేర్కొన్నారు. రైతులు నానో యూరియాను వినియోగించాలని దీని ద్వారా సత్ఫలితాలు ఉన్నాయని తెలిపారు. పెద్దపల్లి నియోజకవర్గం లో 60 వేల కోట్ల రూపాయల రైతు బోనస్ ను అందించామని ప్రస్తుత సీజన్ లో అది 100 వేలకోట్లకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సంఘం చైర్మన్ మోహన్ రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏడిఏ శ్రీనాథ్, సంఘం కార్యదర్శి రమేష్, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# అపరశబరిమలైలో.. నేటి నుండి మండల పూజ మహోత్సవాలు..



### శరణుఘోషతో మారుమ్రోగుతున్న జమ్మికుంట పట్టణం..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో అపరశబరిమలైగా పేరుగాంచిన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం గత 27వసంతాలుగా అయ్యప్ప స్వాముల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్నది. ఈ సంవత్సరం కార్తికమాసం ప్రారంభం నుండే ఆలయంలో మాలధారణ చేసుకుంటున్న భక్తుల సంఖ్య రోజు రోజుకు పెరుగుతూ ఈ నెల 5వ తేదిన కార్తిక పౌర్ణమి రోజున అధిక సంఖ్యలో స్వాములు మాలలు ధరించారు. ప్రతియేట నవంబర్ 16వ తేది నుండి డిసెంబర్ 26వ తేది వరకు కేరళ రాష్ట్రంలోని పట్టణంతిట్ట జిల్లా పరిధిలోని శబరిమలై కొండల్లో కొలువు తీరిన శ్రీ అయ్యప్ప స్వామి ప్రధాన ఆలయంలో ప్రతియేట ఏ విధంగానైతే కేరళ సాంప్రదాయ తాంత్రిక విధానంలో జమ్మికుంట అయ్యాయపపయ స్వామ ఆలయంలో నేటి నుండి 16వ తేది ఆదివారం మొదలుకుని డిసెంబర్ 26వ తేది వరకు మండల పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయ కమిటీ అధ్యక్షులు 40వ సారి మాల దరించిన సరిమల్లె జయేందర్ గురుస్వామి, ఆలయ ప్రధాన పూజరి గుడవర్తి శ్రీనివాసశర్మల ఆధ్వర్యంలో మండల పూజ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఆలయాన్ని సర్వంగా సుందరంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే జమ్మికుంట పరిసర ప్రాంతాల నుండి అయ్యప్ప స్వాములు లోకల్ స్వాములు శనివారం నాటికి ఐదు వందల పైచిలుకు స్వాములు మాలలు స్వీకరించారు. దీనితో జమ్మికుంట పట్టణంలో గత 15రోజులుగా స్వామియే శరణు అయ్యప్ప.. అన్న శరణుఘోషతో జమ్మికుంట పట్టణం మారుమ్రోగుతుంది. ఎక్కడ చూసిన నల్లవస్త్రాలు ధరించిన స్వాములు చలివాతవారణాన్ని సైతం లెక్కచేయకుండా వందల సంఖ్యలో దీక్షలు చేపడుతున్నారు. 41రోజుల పాటు దీక్షలు ధరించిన అయ్యప్ప స్వాములు స్వామి వారికి ఆత్మ నివేదన చేసుకుంటు నిత్యం శరణు ఘోషతో అయ్యప్ప స్వామిని పూజిస్తున్నారు. రోజుకో ఒకసారి భిక్ష.. మరో మారు అల్పహారం తీసుకుంటూ రోజుకు రెండు మార్లు చన్నీటి స్నానం చేస్తూ కఠిక నేలపై నిద్రిస్తూ నియమాలు అచరిస్తున్నారు. రోజు రోజుకు జమ్మికుంట శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతియేట మాలలు ధరించే సంఖ్య ఘనంగా పెరుగుతూ పోతుంది.

### స్వాములకు అన్ని విధాల ఏర్పాట్లు చేసాం..

**ఆలయ చైర్మన్ సరిమల్లె**



జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామ ఆలయం స్వచ్ఛందంగా భక్తుల విరాళాలతో కొట్లాది రూపాయలతో నిర్మించి, గత 27 సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో అధ్యాత్మిక చింతనకు బాటలు వేస్తూ ఇప్పటికే వేలాది మంది అయ్యప్ప స్వాములను తీర్చిదిద్దిన ఘనత జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయానికి దక్కుతుం దన్నారు. నేటి నుండి ప్రారంభమవుతున్న మండల పూజ మహోత్సవానికి కరీంనగర్, పెద్దపల్లి, భూపాల్‌పల్లి జయశంకర్, హన్మకొండ జిల్లాల పరిసరాల నుండి ప్రతియేట అధిక సంఖ్యలో ఆలయానికి వచ్చే దీక్షలు స్వీకరించిన అయ్యప్ప స్వాముల కోసం స్థానిక పట్టణ అయ్యప్ప స్వాముల కోసం ఈ 16వ తేది నుండి జనవరి 1వ తేది వరకు ప్రతినిత్యం వందలాది మంది అయ్యప్ప స్వాములకు భిక్ష (మహాఅన్నదాన) కార్యక్రమం చేపట్టడం జరిగిందని 27 సంవత్సరాలుగా భిక్ష కార్యక్రమం అయ్యప్ప స్వాములు, దాతల సహకారంతో సవ్యంగా నిర్వహించడం జరుగుతుందని జయేందర్ గురుస్వామి తెలిపారు. మండల పూజ మహోత్సవాల సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయాన్ని విద్యుత్ కాంతుల దీపాలతో సర్వంగా సుందరంగా అలంకరించారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు వచ్చి మరింత సహకరించాలని జయేందర్ గురుస్వామి విజ్ఞప్తి చేసారు.

### నేడు మండల పూజ వివరాలు..

జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలో 16వ తేది ఆదివారం ఉదయం 5గంటలకు సుప్రభాత సేవ, దేవతమూర్తులకు విశేష అభిషేకంలు, 8.15 నిమిషాలకు గణపతిపూజ, స్వస్తి పుణ్యాహవచనం, రక్షబంధనం, 9.15 నిమిషాలకు ద్వజ రోహణం, 9.30 నిమిషాలకు మంటపారదారన, అష్టోత్తర కళశ పూజ, 10.15 నిమిషాలకు గణపతి, నవగ్రహా, రుద్ర, శాస్త్ర, జయద్వి హోమంలు, బలిహారణ, పూర్ణాహుతి, 11.30 నిమిషాలకు స్వామి వారిఇ నవ విధ అభిషేకంలు, అష్టదశ, అష్టోత్తర కలశ ఘటాభిషేకంలు, 12.15 నిమిషాలకు పూర్ణాహుతి, హారతి, మధ్యాహ్నం 1.00కు మహాద అశీర్వచనంలు, అనంతరం మహాఅన్నదాన కార్యక్రమం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాస్ శర్మ తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

పెగడపల్లి, ప్రభాతవార్త:



ధాన్యం కొనుగోలులో నాణ్యత పాటించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ సూచించారు. మండల కేంద్రంలో, కొండయ్యపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వరి ధాన్య బస్తాల బరువును స్వయంగా తనిఖీ చేసి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, నిష్పాక్షికంగా కొనుగోలు జరిగేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వల్లో ఆలస్యం లేకుండా వెంటనే రైస్ మిల్లులకు తరలించే చర్యలు తీసుకోవాలని, వాహనాల రవాణా ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు మరియు మిల్లర్లు సమన్వయంతో పని చేయాలన్నారు. రైతులు సౌకర్యంగా, సమస్యలేమీ లేకుండా తమ ధాన్యాన్ని విక్రయించుకునే విధంగా ప్రతి కేంద్రంలో అవసరమైన సిబ్బంది, తూకం పరికరాలు, టైంలైన్స్ ను ఖచ్చితంగా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ వో జితేందర్ రెడ్డి, డి సి వో మనోజ్ కుమార్, మండల తహసీల్దార్ ఆనంద్ కుమార్, వ్యవసాయ అధికారి శ్రీకాంత్, నయా తాసిల్దార్ లాస్య శ్రీ, ఆర్ ఐ శ్రీనివాస్, సహకార సంఘం సీఈఓ గోపాల్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కష్టపడి పనిచేయడమే విజయానికి మూలం

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**

మెట్ పల్లి, ప్రభాతవార్త:



విద్యార్థి జీవితంలో కష్టపడి, ఇష్టంతో పనిచేయడమే విజయానికి మూలమని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని ఐ క్యూ మైండ్స్ సంస్థలో వివిధ కోర్సులలో శిక్షణ పూర్తిచేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ శనివారం అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ.. విద్య అనేది ప్రతి ఒక్కరి జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తి అని, విద్యార్థులు తమ ప్రతిభను మరింత మలచుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పేర్కొన్నారు. కుటుంబం–సమాజం అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని విద్యార్థులకు సూచించారు. అలాగే భవిష్యత్తు కోసం నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటున్న విద్యార్థులందరికీ ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఐ క్యూ మైండ్స్ యాజమాన్యం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# స్పెషల్ లోక్ అదాలత్

### 1349 కేసుల పరిష్కారం

**పెద్దపల్లి, ప్రభాతవార్త.** పెద్దపల్లి జిల్లాలో ఉన్న న్యాయస్థానాల్లో శనివారం స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో సివిల్, పోలీస్, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, సమ్మరీ ట్రయల్ కేసులు మొత్తం 1349 పరిష్కరించబడ్డాయని జిల్లా న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ కే సునీత తెలిపారు. ఇందులో 446 కేసులో పెద్దపల్లికి సంబంధించినవి, 171 కేసులు సుల్తానాబాద్, ఓదెలకోర్టులకు సంబంధించి, 25 కేసులు మంథని కోర్టుకు సంబంధించి, 527 కేసులు గోదావరిఖని కోర్టుకు సంబంధించినవి ఉన్నాయి.

